




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :61 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 6 నవంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :61 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 6 NOVEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



# సరస్వతి పవర్ కోసం దళితుల భూములు లాక్కున్నారు

- ప్రజలను భయపెట్టి తీసుకున్న ఆస్తిని కుటుంబ ఆస్తిలా గొడవలాడుకుంటున్నారు
- చుక్కల భూములు, అసైన్డ్ భూములపై సమగ్ర నివేదిక కోరుతాం
- లేని కంపెనీ కోసం 196 కోట్ల లీటర్ల నీటిని కేటాయించుకున్నారు
- అటవీ భూముల రికార్డులు మార్చారు
- పెట్రోల్ | బాంబులు వేసి రైతుల్ని భయభ్రాంతులకు గురి చేసి భూములు తీసుకున్నారు
- భూసేకరణపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నాం
- పల్నాడు జిల్లా, మాచవరం మండలం, వేమవరం గ్రామంలోని సరస్వతి పవర్ భూములను స్వయంగా పరిశీలించి, మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం పల్నాడు జిల్లా మాచవరంలో పర్యటించారు. ఇందులోభాగంగా మాచవరంలో సరస్వతి పవర్ భూములను పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ దివంగత శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే సరస్వతి పవర్ భూముల సేకరణకు బీజం పడిందని, సరస్వతి పవర్ కంపెనీలో వైఎస్ కుటుంబానికి 86 శాతం వాటా ఉందని అన్నారు. సరస్వతి పవర్ కోసం తీసుకున్న భూముల్లో వేమవరంలో 710.06 ఎకరాలు, చెన్నాయపాలెంలో 273 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 93.79 ఎకరాలు, తంగెడ

వివరాలు 2లో..

# వైసీపీ ప్రభుత్వానికి, మీకు ఏంటి తేడా?

## కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

విద్యుత్ చార్జీల అంశంలో షర్మిల విమర్శనాస్త్రాలు

ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆగ్రహం

మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వి ద్యుత్ చార్జీల అంశంలో కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వ పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సిన కూటమి ప్రభుత్వం, ఆ పాపపు పరిహారాన్ని ప్రజల నెత్తినే మోపుతోందని మండిపడ్డారు. రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు, వసూళ్ల విషయంలో తమ తప్పేం లేదని, తమకసలు సంబంధమే లేదని, ఆ భారం తమది కాదని, ప్రజలపైనే ఆ భారం మొత్తం మోపుతున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సర్దుబాటు కాదని, ప్రజలకు సర్దుపోటు

వివరాలు 2లో..

# ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు నన్ను బంధించి కొట్టారు..

## టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు వెల్లువ

- తన కార్ల ఇవ్వాలని అడిగితే బంధించి చిత్రహింసలు పెట్టారని తెలంగాణ యువకుడి ఫిర్యాదు
- అధికారులు వైసీపీకి తొత్తులుగా మారి బుగ్గన బంధువుకు భూమిని కట్టబెట్టారంటూ మరో ఫిర్యాదు
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో పలువురి ఫిర్యాదులు
- మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ సీనియర్లు వర్లరామయ్య, ఇతర నేతలకు సమస్యలు మొరపెట్టుకున్న బాధితులు



వివరాలు 2లో..

# దాడిశెట్టి రాజా ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- మాజీ మంత్రికి హైకోర్టులో ఎదురుదెబ్బ
- 2019లో జరిగిన విలేకరి హత్య కేసులో రాజాపై ఆరోపణలు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేసు నమోదు

పెన్ పవర్ డెస్క్:విలేకరి హత్య కేసులో ముందస్తు బెయి ల్ కోసం మాజీ మంత్రి దాడిశెట్టి రాజా దాఖలు చేసిన పిటిషన్ ను ఏపీ హైకో ర్టు కొట్టివేసింది. మంగళవారం పిటిషన్ పై విచారణ

వివరాలు 2లో..



# ట్విట్టర్ కొనడం నేను చేసిన పెద్ద తప్పు..

## ఎలాన్ మస్క్ సంచలన కామెంట్స్



పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ట్విట్టర్ (ఇప్పుడు X అని పిలుస్తున్నాం) కొనుగోలుపై ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్విట్టర్ ను 44 బిలియన్ డాలర్లకు కొను గోలు చేయడం ఓ పిచ్చితనం అనిపించిందన్నారు. జీరోగన్ పోడ్

వివరాలు 2లో..

# కుప్పంలో వైసీపీకి భారీ షాక్.. టీడీపీలోకి కీలక నేత జంప్

- టీడీపీలోకి కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్
- వైసీపీతో పాటు మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా
- సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేత



పెన్ పవర్ డెస్క్:ఏపీలోని చిత్తూరు జిల్లా కుప్పంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన కీలక నేత, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్

వివరాలు 2లో..

# గత ఐదేళ్లలో తప్పులు జరిగిన మాట నిజమే

- ప్రస్తుతం వాటిని సరిదిద్దుతున్నామని ద్వారకా తిరుమల రావు వెల్లడి
- అనంతపురంలో మీడియా సమావేశం
- ఉపముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందించిన డీజీపీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని డీజీపీ ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై డీజీపీ తాజాగా స్పందించారు. డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై తాను ఎలాంటి కామెంట్ చేయబోనని చెప్పారు. ఈమేరకు మంగళవారం అనంతపురంలో

వివరాలు 2లో..

# మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా...!

## కెనడాపై జైశంకర్ తీవ్ర ఆగ్రహం



- కెనడా నిరాధార ఆరోపణలు చేస్తోందన్న జైశంకర్
- భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని... ఇది సరికాదని మండిపాటు
- అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని విమర్శ

వివరాలు 2లో..

# భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయబోం

- మహారాష్ట్ర ఎన్నికలకు ముందు శరద్ పవార్ అనూహ్య ప్రకటన
- రాజ్యసభ ఎంపీ పదవీకాలం ముగిసిన తర్వాత పోటీకి దూరంగా ఉంటానని వెల్లడి
- ప్రజలకు సేవ చేయడం మాత్రం ఆపబోనున్న రాజకీయ కురువృద్ధుడు

పెన్ పవర్ డెస్క్:రాజకీయ కురువృద్ధుడు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఎసీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ మహారాష్ట్ర ఎన్నికలకు ముందు సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్‌లో

వివరాలు 2లో..



# పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు



- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన

పెన్ పవర్ డెస్క్:పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 25న సమావేశాలు ప్రారంభమ వుతాయని, డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు (మంగళవారం)

వివరాలు 2లో..

# జనసేన అందరి పార్టీయా, కాదా?



## పవన్ కల్యాణ్‌పై మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం

- మూడో మంత్రి వేరే సామాజిక వర్గం నుంచి ఎందుకు లేదని ప్రశ్న
- ఎన్నికల సమయంలో సీటు కోరితే ఇవ్వలేదని ఆవేదన
- పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది కాదన్న మంద కృష్ణ
- హెూంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన మంద కృష్ణ

పెన్ పవర్ డెస్క్:జనసేన అందరి పార్టీయా? లేక ఒకటి రెండు కులాల పార్టీయా? అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు. కూటమి కేబినెట్లో జనసేన తరఫున ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయని గుర్తు చేశారు. ఇందులో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాము అర్థం చేసుకోగలమని... కానీ మూడో మంత్రి పదవిని మాత్రం బీసీకో... ఎస్సీకో... ఎస్టీకో ఇవ్వాలి కదా అన్నారు

వివరాలు 2లో..

# సరస్వతి పవర్ కోసం దళితుల భూములు లాక్కున్నారు

- మొదటి పేజీ తరువాయి

గ్రామంలో 107.36 ఎకరాలతో సహా మొత్తంగా రైతుల వద్ద నుంచి 1184 ఎకరాలు తీసుకోగా ఇందులో పట్టా భూమి 1043.75 ఎకరాలు ఉంటే, చుక్కల భూమి 75 ఎకరాలు ఉందని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజల నుంచి భూములు లాక్కున్నారని, ఇవ్వని వారిపై పెట్రోల్ పోసి దాడులకు పాల్పడ్డారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరికొందరి నుంచి ఉద్యోగాలు ఆశ చూపించి భూములు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడం మర్చిపోయారని దీంతో జీవనాధారం కోల్పోయి ప్రజలు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతి పవర్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన ప్రజలకి ఇప్పటికీ పరిహారం చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు.

ఇక మాచవరంలో సరస్వతి పవర్ కి దాదాపుగా 15 వందల ఎకరాలు అటవీ భూములు ఉన్నాయని దీంతో 4 వందల ఎకరాల అటవీ భూములను కూడా అక్రమంగా తీసుకున్నారని అన్నారు. దీంతో సర్వేకి ఆదేశించగా వారం రోజుల క్రితమే అధికారులు సర్వే పూర్తి చేశారని తెలిపారు.

## ఎడిటర్ వ్యూ

## 2047 కోసం పక్కా ప్లానింగ్

కేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం.. తాజాగా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పలు రాష్ట్రాల్లో రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంపుకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 60 వేల కిలో మీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. విజన్ – 2047 అమల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుల్లో ఏపీతో పాటుగా తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది. పలు నూతన ప్రాజెక్టులను ప్రకటించారుఇందులో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది.కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెట్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 2047లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ?తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనున్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోంది.ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాల పైన కసరత్తు పూర్తి చేసారు. అయితే, అధికారికంగా ఈ ప్రాజెక్టుల రూట్ మ్యాప్ తో పాటుగా భూ సేకరణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులకు సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తం గా దాదాపు 60 వేల కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం కు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతో పాటుగా భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికల పైన కసరత్తు కొనసాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలనేది కేంద్రం లక్ష్యంగా ఉంది. తెలంగాణ లో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదే విధంగా నాగపూర్ - హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్– విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేసారు.అదేవిధంగా నాగపూర్ ? హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్?విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ ? బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్?కటక్?విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్?65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్?కాకినాడ?రామేశ్వరంవిజయవాడగుంటూరు?ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట?మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

# వైసీపీ ప్రభుత్వానికి, మీకు ఏంటి తేడా?

- మొదటి పేజీ తరువాయి

అని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన భారీ కరెంట్ షాక్ అని పేర్కొన్నారు. "విద్యుత్ చార్జీల అంశంలో వైసీపీ చేసింది పాపం అయితే, రాష్ట్ర ప్రజలకు టీడీపీ–జనసేన–బీజేపీ ప్రభుత్వం పెడుతున్నది శాపం. గత సర్కారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఏమిటి సంబంధం? ప్రభుత్వం ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఆ అదనపు భారాన్ని ప్రజలపై మోపుతారా? విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత ఐదేళ్లలో వైసీపీ మోపిన భారం రూ.35 వేల కోట్లు అయితే, ఈ ఐదు నెలల్లో కూటమి ప్రభుత్వం మోపిన భారం రూ.18 వేల కోట్లు! వైసీపీకి మీకు తేడా ఏంటి? వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచిందని అన్నారు... కూటమి అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచబోమన్నారు... అవసరమైతే 30 శాతం తగ్గిస్తామని కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటే, అదనపు భారాన్ని ప్రజలపై మోపకూడదన్న చిత్తశుద్ధి మీకుంటే వెంటనే ఆ రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. అదనపు భారం తగ్గించేందుకు నిధులు ఇవ్వాలని మోదీని గల్లా పట్టి అడగండి. ఇకపై ప్రజల నుంచి ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా ఒప్పుకునేది లేదు. ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోంది. ట్రూఅప్ చార్జీల రూపంలో అధిక విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా రేపటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తరఫున పిలుపునిస్తున్నాం" అని షర్మిల ట్వీట్ చేశారు.

# మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా...!

**పెన్ పవర్ డెస్క్:** కెనడా ప్రభుత్వంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కెనడాలో ఓ హిందూ దేవాలయంపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో జైశంకర్ తీవ్రంగా స్పందించారు.కెనడాపై తాను మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నానని... ఒకటి నిరాధార ఆరోపణలు చేస్తోందని, రెండోది భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని, ఇది సరైనది కాదని కేంద్రమంత్రి అన్నారు. మూడోది మనమంతా చూస్తున్నామని, అందుకు ఈ వీడియోనే సాక్ష్యం అని ఆలయంపై దాడి ఘటనను ఉద్దేశించి అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనే విషయం తెలిసిపోతోందని విమర్శించారు.అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఆ దేశంతో భారత్ కు సత్సంబంధాలు కొనసాగుతాయన్నారు. డొనాల్డ్ ట్రంప్‌తో సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలో ఆ దేశంతో భారత్ మంచి సంబంధాలను కొనసాగించిందని వెల్లడించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహం పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుప్పంలో వైసీపీకి భారీ షాక్.. టీడీపీలోకి కీలక నేత జంప్

- మొదటి పేజీ తరువాయి

సుధీర్ టీడీపీలో చేరారు. వైసీపీతో పాటు మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ ఛైర్మన్ పదవి తాలూకు రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు పంపారు. ఆ తర్వాత అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సుధీర్‌కు చంద్రబాబు పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

# దాడిశెట్టి రాజా ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- మొదటి పేజీ తరువాయి

జరిపిన హైకోర్టు.. మాజీ మంత్రి పిటిషన్ ను తోసిపుచ్చింది. తుని నియోజకవర్గం తొండంగి మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేసిన కాతా సత్యనారాయణ 2019 అక్టోబర్ 15న హత్యకు గురయ్యారు. ఎస్. అన్నవరంలోని తన నివాసానికి వెళుతున్న సత్యనారాయణను లక్ష్మీదేవి చెరువుగట్టుపై దుండగులు అడ్డగించి, కత్తులతో నరికి చంపారు.ఈ హత్యకు సూత్రధారి వైసీపీ నేత దాడిశెట్టి రాజానేనని మృతుడి కుటుంబీకులు ఆరోపించారు. వారి ఫిర్యాదు మేరకు తుని రూరల్ పోలీసులు రాజాతో పాటు ఆరుగురిని నిందితులుగా చేర్చి కేసు నమోదు చేశారు. అయితే, రాజా మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఈ కేసు మరుగునపడిపోయింది. 2023లో మంత్రి పేరును ఈ కేసుకు సంబంధించిన చార్జిషీట్ లో తొలగించారు. దీనిపై సత్యనారాయణ సోదరుడు, న్యాయవాది కాతా గోపాలకృష్ణ పట్టువదలకుండా పోరాడారు.యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ను కలిసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడ్డాక న్యాయం చేస్తామంటూ లోకేశ్ హామీ ఇచ్చారు. అన్నట్లుగానే ప్రభుత్వం ఏర్పడ్డాక మాజీ మంత్రి దాడిశెట్టి రాజాపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ దాడిశెట్టి రాజా హైకోర్టును ఆశ్రయించారు.

# ట్విట్టర్ కొనడం నేను చేసిన పెద్ద తప్పు..

- మొదటి పేజీ తరువాయి

కాస్ట్ లో మాట్లాడిన ఎలాన్ మస్క్..ట్విట్టర్ ను చాలా ఎక్కువ ధరకు కొనుగోలు చేశాన్నారు. అయితే ట్విట్టర్ తాను కొనుగోలు చేయడం వెనకగా ఓ పెద్ద కారణం ఉందన్నారు. నేను గనక ట్విట్టర్ ను కొనుగోలు చేసి ఉండకపోతే పరిణామాలు అదోలా ఉండేవని అన్నారు.అయితే ట్విట్టర్ తో భవిష్యత్ మంచి రాబడి ఉం టుందని అన్నారు. 2022లో ట్విట్టర్ కొనుగోలుపై తన ఎత్తుగడను వివరించారు ఎలాన్ మస్క్. 44 బిలియన్ల యూఎస్ డాలర్లకు ఈ ప్లాట్ ఫాం ను కొనుగోలు చేయడం వెనక ఉన్న అసలు రహస్యాన్ని వెల్లడించారు. ట్విట్టర్ ను కొనుగోలు చేయకపోతే చిక్కుల్లో పడేవాడిని.. అయితే ట్విట్టర్ లో పెట్టుబడులు రాబోయే రోజుల్లో తనకు విజయాన్ని అందించ గలదని చెప్పారు.

# ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు నన్ను బంధించి కొట్టారు..

**పెన్ పవర్ డెస్క్:** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో (మంళవారం) జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బాధితులు తమ సమస్యలను మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్, బుచ్చిరాంప్రసాద్‌లకు విన్నవించుకున్నారు.

**వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు కొట్టారు..**

"నా వద్ద ఐదు కార్లను రెంట్‌కు తీసుకుని కడప జిల్లా వేంపల్లి మెడికల్ కాలేజీలో ఉద్యోగుల డ్రాపింగ్, పికప్‌ల కోసం పెట్టి నన్ను మోసగించిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై కేసుపెట్టాను. పోలీసులు విచారణ జరిపి అతడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా కార్ల జాడను కనుక్కున్న వేంపల్లి పోలీస్ స్టేషన్ తీసుకురాగా.. అక్కడి ఎస్సై తిరుమల నాయుడు మరుసటి రోజు వచ్చి కార్లను తీసుకెళ్లమని తారగ చెప్పాడు. పొద్దునే పోలీస్ స్టేషన్‌కు వెళితే కార్లు అక్కడ లేవు. వాటిని ఎక్కడ నుంచి తెచ్చామో అక్కడికే పంపించాం. వెళ్లి వారితో మాట్లాడమని నన్ను వైసీపీ నేతల వద్దకు పంపారు. అక్కడ వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు శంకర్ రెడ్డి, ప్రసాద్, వైసీపీ జడ్పీటీసీ రవికుమార్ నన్ను బాగా కొట్టారు. ఇడుపులపాయలోని వారి రిసార్ట్‌లో ఐదు రోజులపాటు బంధించిన చిత్రహింసలు పెట్టారు ఎలాగోలా తప్పించుకుని బ్రతికి బయటపడ్డాను. రెండు నెలల క్రితం నా కార్లు అవినాష్ రెడ్డి కాన్వాయ్‌లో ఉన్నాయి. కావున దయ చేసి ఏపీ పోలీసులు నాకు న్యాయం చేయాలి" అని కన్నీటి పర్యంతం అవుతూ తెలంగాణ సంగారెడ్డికి చెందిన టి. సతీష్ కుమార్ అనే యువకుడు ఫిర్యాదు చేశాడు.

అర్జీని స్వీకరించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ నేతలు న్యాయం చేస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు. వెంటనే కడప జిల్లా ఎస్పీతో మాట్లాడారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధితుడి కార్లను అతడికి ఇప్పించి నిందితులపై కేసులు పెట్టి.. తప్పుడు పనులకు సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

**బాలిక పట్ల ఎదురింటి తాగుబోతు అసభ్యకర ప్రవర్తన**

విజయవాడ రాజరాజేశ్వరి పేటకు చెందిన 12 ఏళ్ల బాలిక పట్ల ఎదురింటి తాగుబోతు (గంజాయి) అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఓ మహిళా ఫిర్యాదు చేసింది. "మీ అమ్మ పిలుస్తుంది రమ్మని చెప్పి బాలికను ఇంటి మేడ పైకి తీసుకెళ్లి ముట్టుకోకూడని చోట ముట్టుకుంటూ నీచమైన పనులు చేశాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు పట్టించుకోక పోగా ఫిర్యాదు చేసిన నా పట్ల నీచంగా ప్రవర్తించారు" అని బాలిక తల్లి వాపోయింది. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లడంతో తాగుబోతు వ్యక్తి అతడి అమ్మ దాడులకు తెగబడ్డారని పేర్కొంది. అంతేకాకుండా ఆ తాగుబోతు వ్యక్తి ప్రతిరోజు ఆ మహిళ ఇంట్లోకి వచ్చి బాలికతో పాటు మహిళ పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచార యత్నానికి ఒడిగడుతున్నాడని, అతడిని కఠినంగా శిక్షించాలని కోరింది. మహిళల పట్ల దిగజారి ప్రవర్తించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించాలని బాధిత మహిళ గ్రీవెన్స్‌లో భోరుమని విలపించింది.

**బుగ్గన బంధువుకు భూమి..**

వైసీపీ నేతలకు సహకరిస్తూ తమ భూమిని అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బంధువు బీఆర్సీ బుగ్గారెడ్డికి అక్రమంగా రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేశారని నంద్యాల జిల్లా పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన సురేష్ బాబు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీనిపై నాడు ప్రశ్నిస్తే పోలీసులతో బెదిరించారని, అక్రమంగా ఆన్‌లైన్ చేసిన 14 సెంట్ల రద్దు చేసి, ఈ అక్రమాలకు సహకరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

# గత ఐదేళ్లలో తప్పులు జరిగిన మాట నిజమే

- మొదటి పేజీ తరువాయి

డీజీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని పొరపాట్లు, తప్పులు జరిగాయని ఒప్పుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆ తప్పులను సరిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.ఏపీలో మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని డీజీపీ చెప్పారు. పోలీసు వ్యవస్థను ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగా విధులు నిర్వహించలేదని, ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినా బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు.

భావప్రకటనా స్వేచ్ఛ వల్ల దాడి జరిగిందని రాసుకున్నారు తప్పితే ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని వివరించారు. ఐజీ సంజయ్ పై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోందని గుర్తుచేశారు. దీనిపై నివేదిక తొలుత జీఏడికి వెళుతుందని, అక్కడి నుంచి తమకు అందుతుందని చెప్పారు. తప్పు జరిగితే ఎన్ని ఏళ్ల తర్వాతైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందని చెబుతూ.. కేరళలో ఓ ఐపీఎస్ కు 20 ఏళ్ల తర్వాత శిక్ష విధించారని డీజీపీ గుర్తుచేశారు.

# జనసేన అందరి పార్టీయా, కాదా?

- మొదటి పేజీ తరువాయి

.నాయకుడిగా మీరు, మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు నాదెండ్ల మనోహర్ మీ వెంటే ఉన్నారు కాబట్టి ఆయనకు ఇవ్వడాన్ని కూడా తప్పుబట్టనని చెప్పారు. కానీ మూడో పదవి ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వాల్సిందన్నారు. అప్పుడే సామాజిక న్యాయం పాటించినట్లు అవుతుందన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో రెండు సీట్లను, ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వేకోడూరులో జనసేన పోటీ చేసిందని, ఇక్కడ ఏదో ఒకచోట నుంచి తమ సామాజిక వర్గానికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని తాము పవన్ కల్యాణ్‌ను కోరామన్నారు. మూడు ఎస్సీ స్థానాలలో తాము ఒక్కటైనా ఇవ్వాలని కోరితే వాటిని మాలలకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే తాము తమ అసంతృప్తిని వ్యక్తం చేశామని... కలిసి ఆవేదన వెళ్లగక్కుతామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

**పవన్ మీద మా ఆవేదన ఇప్పటిది కాదు**

పవన్ కల్యాణ్ అందరికీ పెద్దన్న పాత్ర పోషించాలనుకుంటే ఆ పార్టీ తరఫున బీసీ లేదా ఎస్సీ లేదా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. జనసేన కేవలం కాపులకు మాత్రమే పెద్దన్నగా కనిపిస్తోందని... మాకు అయితే ఆయన పెద్దన్న కాదని విమర్శించారు. పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది మాత్రమే కాదన్నారు.

**హోంశాఖపై పవన్ వ్యాఖ్యల మీద స్పందించిన మంద కృష్ణ**

హోంమంత్రి అనిత శాఖ మీద పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల మీద మంద కృష్ణ స్పందించారు. పవన్ కల్యాణ్ శాఖలో ఏదో తప్పు జరిగితే మరో మంత్రి మాట్లాడటం సమంజసమేనా? అని ప్రశ్నించారు. ఆయన శాఖలో ఏదో లోపం జరిగితే... మరో మంత్రి కల్పించుకొని... పవన్ కల్యాణ్ వద్ద ఉన్న శాఖ నేను నడిపి చూపిస్తానని అంటే ఎలా ఉంటుంది? అని చురక అంటించారు. కేబినెట్ అంటే కుటుంబమన్నారు. హోంశాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలను మంద కృష్ణ తప్పుబట్టారు.

# పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

- మొదటి పేజీ తరువాయి

ఎక్స్ వేదికగా ప్రకటించారు. " కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20, 2024 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి" అని ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొందిన 75వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 26, 2024న సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కాగా 'ఒకే దేశం, ఒకే ఎన్నికల' ప్రతిపాదన, శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ (సవరణ) బిల్లు–2024పై అధికార, విపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరగవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు: అమిత్ షా**

వక్ఫ్ (సవరణ) బిల్లు–2024ను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. గుర్గావ్‌లోని బాద్‌షాపూర్ ప్రాంతంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కాగా వక్ఫ్ బిల్లు సవరణలను బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. అయితే జగదాంబికా పాల్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారు.

# భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయబోం

- మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేసే ఉద్దేశం లేదని ఆయన వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ పదవీకాలం పూర్తయిన తర్వాత తిరిగి కొనసాగాలా లేదా అనేదానిపై ఆలోచిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుత రాజ్యసభ ఎంపీ గడువు సమీపిస్తోందని ఆయన పేర్కొన్నారు."నేను 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. లోక్‌సభకు పోటీ చేయను. ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయబోను. ఏ ఎన్నికల్లోనూ మీరు నన్ను ఓడించలేదు. ప్రతి ఎన్నికలోనూ మీరు నన్ను గెలిపించారు. కాబట్టి నేను ఎక్కడో ఒక చోట ఆపాలి. కొత్త తరాన్ని తీసుకురావాలి. అయితే నేను సామాజిక సేవను వదలడం లేదు. నాకు అధికారం అక్కర్లేదు" అని శరద్ పవార్ పేర్కొన్నారు. తన మనవడు యుగేంద్ర పవార్‌కు మద్దతుగా బారామతి నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల బహిరంగ ర్యాలీలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా శరద్ పవార్ నొక్కి చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి తాను ఏ ఎన్నికల్లోనూ గెలవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. "నేను అధికారంలో లేను. నేను రాజ్యసభలో ఉన్నాను. రాజ్యసభ ఎంపీ గడువు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలే మిగిలి ఉంది. నేను ఇప్పటికే 14 ఎన్నికల్లో పోటీ చేశారు. ఇంకా ఎన్నిసార్లు పోటీ చేస్తాను. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల వారికి, ఆదివాసీలకు అవకాశం ఇవ్వాలి. ప్రస్తుతం నేను చేస్తున్న కొనసాగించడానికి ఎన్నికలు అవసరం లేదు. "జాతీయ రాజకీయాలు మాత్రమే చేయాలని 30 సంవత్సరాల క్రితం నేను నిర్ణయించుకున్నాను. రాష్ట్ర బాధ్యత అంతా అజిత్ పవార్‌కు అప్పగించాను. దాదాపు

గత 25 నుంచి 30 ఏళ్లుగా రాష్ట్ర బాధ్యతలు అజిత్ పవార్ వద్దే ఉన్నాయి. ఇక వచ్చే 30 ఏళ్ల కోసం ఏర్పాట్లు చేయాలి" అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. కాగా ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అజిత్ పవార్‌పై మేనల్లుడు యుగేంద్ర పవార్ పోటీ చేస్తున్నారు. పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతి నియోజకవర్గంలో వీరిద్దరూ తలపడుతుండడం ఆసక్తికరంగా మారింది. కాగా పవార్ రాజ్యసభ పదవీకాలం 2026 సంవత్సరంలో పూర్తవుతుంది.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# వెయ్యి ఎకరాలకు మల్బరీ సాగు విస్తరణ



● జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబరు 5:**జిల్లా వ్యాప్తంగా వెయ్యి ఎకరాల్లో మల్బరీ సాగు విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మైక్రో ఇరిగేషన్, సెరీ కల్చర్, టూరిజం, స్వయం ఉపాధి పథకాలు యూనిట్లు మంజూరు, ఆర్థిక చేకూర్పు కల్పనపై సంబంధిత అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదికి పది విడతల్లో పట్టు పురుగుల నుండి రైతులకు సుమారు రూ.లక్ష ఆదాయం వస్తోందన్నారు.పాడేరు, రంపచోడవరం,చింతూరు ఐటిడిఏ పరిధిలో మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకాన్ని విస్తరించి రైతులకు ఆదాయం పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పది వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెంపకాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించి రైతులకు పెద్ద ఎత్తున మైక్రో ఇరిగేషన్ యూనిట్లు మంజూరు చేయాలని సూచించారు.పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలన పై ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. సంబంధిత రికార్డులు నిర్వహించాలని పేర్కొన్నారు. కిశోర వికాసం పథకంలో బాల, బాలికలకు క్రీడలు నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. లక్పతి దీదీ పథకంలో లబ్దిదారులకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయాలని ఎల్టిఎంను ఆదేశించారు.పర్యాటక ప్రాంతాలలో ట్రాఫిక్, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు పేపట్టాలని సూచించారు. పర్యాటక ప్రదేశాల పరిధిలో గ్రామ స్థాయి, మండల స్థాయి, ఐటిడిఏ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయమని చెప్పామని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని అధికారులను అడిగి తెలుసు కున్నారు. పర్యాటక సర్క్యూట్పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో పర్చువల్గా పాడేరు, రంపచోడవరం, చింతూరు పి.ఓలు వి.అభిషేక్, కె. సింహచలం,అపూర్వ భరత్, మైక్రో ఇరిగేషన్ పి.డి. రహీమ్, ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి,డి.పి.ఓ, బి.లవరాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు,సిపి ఓ ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్,ఎల్ ఎం మాతునాయుడు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, జిల్లా పర్యాటక అధికారి జి.దాసు, ద్వమా పి.డి. శివయ్య గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి నేరుగా ఏ.పీ.కి చేరుకున్న

● నాగ సాధు అలియాస్ మహిళ అఘోరీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 05 :**నాగ సాధువు అలియాస్ అఘోరి తెలంగాణ నుంచి మంగళవారం విశాఖ చేరుకున్న అఘోరి నాగుల చవితి శుభసందర్భంగా జోడిగుడ్లపా లెంలోని నాగ క్షేత్రం సందర్శించి, నాగ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ హిందుత్వాన్ని కాపాడడం మహి సీవీళల రక్షణ,గోసంరక్షణ కోసం ఎంత దూరమై నా వెళ్తానని చెప్పారు.తన శక్తులు తెలుసుకోవా లంటే హిమాలయాలకు వస్తే చూపిస్తానని ము ఖ్యంగా ధర్మ పరిరక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తానని డిప్యూటీ సీ.ఎం.పవన్ కళ్యాణ్ ఆయ న కుటుంబానికి తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్కు తెరతీస్తున్న పవన్కళ్యాణ్

- వరుదు కళ్యాణి ఫైర్
- రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతి భద్రత లు
- మహిళలకు కొరడిన రక్షణ. రోజూ అత్యాచా రాలు
- ఇటు యథేచ్ఛగా వైయస్సార్సీపీ కార్యకర్తల అరెస్టులు
- అక్రమ కేసులు, వేధింపులతో వెల్లువెత్తుతున్న విమర్శలు
- వరుదు కళ్యాణి స్పష్టీకరణ
- ఆడబిడ్డల మానప్రాణాలను రక్షించలేని ప్రభుత్వమిది
- హెూం మంత్రి విఫలమయ్యారని అందరికీ తెలిసిన విషయమే
- ఈ వైఫల్యంలో డిప్యూటీ సీ.ఎం. పవన్కళ్యాన్ కూడా బాధ్యులే
- తన పరిధిలో జరిగిన దుర్ఘటనలపై ఆయనేం చేశారో చెప్పాలి

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, నవంబర్ 05 :** రాష్ట్రంలో చంద్రబాబు క్యాబినెట్ టోటల్గా ఫెయిల్ అయిందని, శాంతి భద్రతలు దారుణం గా క్షీణించాయని, విధి నిర్వహణలో హెూంమంత్రి ఘోరంగా విఫలమయ్యారని. మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయిందని, వారిపై అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయని వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్ అయ్యారు. వీట న్నింటికీ సీ.ఎం చంద్రబాబుదే నైతిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.మరోవైపు పోలీస్ వ్యవస్థను రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేయడానికి మాత్రమే వాడుకుంటున్నారంటూ, ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతుండడంతో, ప్రజల దృష్టి మళ్లించేందుకు,ఆ అరెస్టులను, ఆడపిల్ల లపై జరుగుతున్న అఘాయిత్యాలు. రెండింటినీ కలుపుతూ పవన్కళ్యాణ డైవర్షన్ పాలిటిక్స్కు తెర తీస్తున్నారని ఆక్షేపించారు. ఆ దిశలోనే ఆయన, హెూం మంత్రిపై వ్యాఖ్యలు చేశారని తెలిపారు.హెూం మంత్రి సరే.మీరు చేసిందేం టి?:ప్రభుత్వంలో కీలకంగా డిప్యూటీ సీఎం హెూదాలో ఉన్న పవన్కళ్యాణ్కు, ప్రభుత్వ వైఫల్యంలో భాగస్వామ్యం లేదా అని వరుదు కళ్యాణి ప్రశ్నించారు. హెూం మంత్రి విఫలమ య్యారని రాష్ట్రమంతా అనుకుంటున్న నేప థ్యంలో మరి మహిళలకు అన్యాయం జరుగు తుంటే తానేం చేస్తున్నారని.. పవన్కళ్యాణ్ను ప్రశ్నించారు.మీ సొంత నియోజకవర్గం పిఠాపు రంలో యువతికి మత్తుమందిచ్చి టీ.డీ.పీ. నాయకుడు అత్యాచారం చేస్తే కనీసం పరామ ర్శించారా?. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక తల్లిదండ్రులు మిమ్మల్ని కలిసి న్యాయం చేయమని వేడుకుందామని అనుకుంటే, కనీసం కలిసే అవకాశం ఎందుకి వ్వలేదు?. జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ అనుచరులు ఫీల్డ్ అసిస్టెంట్ను లైంగికంగా వేధిస్తే, ఆమె ఆత్మహత్యా యత్నం చేస్తే, మీరు కనీసం పరామర్శించారా?' అని డిప్యూటీ సీఎంను వరుదు కళ్యాణి గట్టిగా నిలదీశారు. రాష్ట్రంలో 30 వేల మంది అమ్మాయిలు మిస్స య్యారని ఎన్నికలకు ముందు ప్రచారం చేసిన పవన్కళ్యాణ్, డిప్యూటీ సీ ఎం అయ్యాక, వారిలో ఎంత మందిని వెతికి తీసుకొచ్చారని.. అలాగే వంద రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సుగాలి ప్రీతి కేసు ఏమైందని ఆమె ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ ఏం చేస్తోంది, కూటమి ప్రభుత్వం కొలువు దీరిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు భద్రతతో పాటు, నిద్ర కూడా కరవైందన్న వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు.. పోలీస్ వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు. పోలీసులు, హెూం మంత్రి గురక పెట్టి నిద్రపోతున్నారా, అని దుయ్యబట్టారు.మహిళల భద్రతంటే ఈ ప్రభుత్వానికి చులకనభావం ఉందని ఆమె తేల్చి చెప్పారు. 5 నెలల కూటమి పాలనలో సీఎం సొంత జిల్లాలో మూడు అత్యాచారాలు, నారా లోకేశ్ సొంత నియోజకవర్గంలో 24 గంటల వ్యవధిలో 3 అత్యాచారాలు జరగడం తో పాటు, రాష్ట్రంలో ఏదో ఒక చోట ప్రతిరోజూ అఘాయిత్యాలు, మహిళలు బాలికలపై అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయని గుర్తు చేశారు.దిశ యాప్ పునరుద్ధరించాలి, గతంలో మహిళలకు అండగా ఉన్న దిశ లాంటి వ్యవస్థ ఉండుంటే ఇలాంటి అకృత్యాలు జరిగేవి కాదన్న ఎమ్మెల్సీ,ఇప్పటి కైనా దిశ యాప్ పునరుద్ధరించడంతో పాటు, కేంద్రం దిశ చట్టాన్ని ఆమోదించేలా చూడాలని కోరారు. తమ అధినేత శ్రీ వైయస్ జగన్ పరామర్శకు వెళితే తప్ప ప్రభుత్వంలో చలనం రావడం లేదన్న ఆమె, సీఎం చంద్రబాబు బాధితులకు న్యాయం చేయకుండా నిందితుల పక్షాన నిలబడి పంచా యతీ చేస్తున్నారని ఆరోపించారు. చనిపోయిన ఆడబిడ్డల తల్లిదండ్రులకు ప్రతిపక్ష నేత రూ.10 లక్షలు పరిహారం ఇస్తుంటే, ప్రభుత్వం కూడా అంతే పరిహారం ఇచ్చి చేతులు దులిపేసుకుం టోందని వరుదు కళ్యాణి ఆక్షేపించారు.




# ఉచిత డిఎస్సీ శిక్షణ కొరకు నవంబర్ 10న ఎంపిక పరీక్ష






● ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ నవంబర్ 05:**
అర్హులైన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిఎస్సీ ఔత్సాహికులకు ఉచిత శిక్షణ అందించే నిమిత్తం ఈ నెల 10వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. జిల్లాలో పది కేంద్రాల్లో ఆన్లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందని ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నుంచి సుమారు 3,200 మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ, ఇతర ఏర్పాట్ల నిమిత్తం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో నెట్ వర్క్, విద్యుత్ సదుపాయం నిరంతరాయంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఆర్టీసీ సర్వీసులను ఆయా కేంద్రాల రూట్లలో నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.

ఈ క్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 3,200 దరఖాస్తులు వచ్చాయని, పోటీ పరీక్షలో మెరిట్ సాధించిన వారిని ఎంపిక చేస్తామని చెప్పారు. ఎంపికైన వారికి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని, మెటీరియల్ అందిస్తామని, మెస్ ఫీజులు చెల్లిస్తామని వివరించారు. మూడు నెలల కాలానికి గాను ప్రభుత్వం రూ.28 వేల వరకు చెల్లిస్తుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,050 మందికి ఉచిత శిక్షణ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, డి.ఎం.హెచ్.ఓ. పి. జగదీశ్వర రావు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దీపం లబ్దిదారులకు ఇంటి వద్దే ఇ కె వై సీ

## సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 1967

## జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి నవంబరు 5:** దీపం 2 పథకం లబ్దిదారులకు అవసరమైన ఇ కె వై సీ ప్రక్రియ గ్యాస్ డెలివరీ బాయ్ ల ద్వారా లబ్దిదారుని ఇంటివద్దే ఉచితంగా చేయించుటకు చర్యలు తీసుకున్నట్లు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందజేస్తున్న దీపం 2 పథకాన్ని అక్టోబరు 31 అనకాపల్లి జిల్లాలో అమలుచేస్తున్నట్లు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. ఈ పథకంలో ప్రజల సౌకర్యార్థం మరి కొన్ని వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం క్రింద మొదటసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్దిదారులు అక్టోబరు 29 తేది నుండి 2025 సంవత్సరం మార్చి 31 తేది వరకు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకున్న ఎడల, మొదటి విడత ఉచిత సిలిండర్ సరఫరా జరుగునని తెలియజేసారు. కావున లబ్దిదారులు ఈ అవకాశమును వినియోగించుకోవాలన్నారు. డెలివరీబాయ్ వినియోగదారుని ఇంటికి గ్యాస్ తెచ్చినప్పుడు ఖాళీ గ్యాస్ సిలిండర్ సిద్ధముగా ఉంచుకోవాలని, లబ్దిదారుడు ఈ పథకము క్రింద తీసుకున్న గ్యాస్ సిలిండర్ ఇతరులకు ఇవ్వరాదని, వారు మాత్రమే తమకు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి వినియోగదారుడు ఇంటి వద్దే "కేవైసీ" ప్రక్రియ గ్యాస్ డెలివరీ బాయ్ ద్వారా జరుగునని, అందుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ దీపం-2 పథకం పై లబ్దిదారులు తమకేమైనా అసౌకర్యము లేదా సూచనలు లేదా ఆక్షేపణలు తమ సంబందిత వార్డ్ లేదా గ్రామ సచివాలయంలో లేదా టోల్ ఫ్రీ నంబరు 1967 ఫోన్ చెసి తెలియజేస్తే సత్వర చర్యలు తీసుకోనబడునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ పథాకాన్ని లబ్దిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, "బ్లాక్ మార్కెట్" కు తరలించడం గాని పాల్పడరాదని జిల్లాలోని లబ్దిదారులు అందరుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



## పాములు కనిపిస్తే హాని చేయకండి.వాసుపల్లి

- ప్రజలందరి పై నాగేంద్రుడు ఆశీస్సులు ఉండాలి
- జీ.వీ.ఎం.సీ స్నేక్ క్యాచర్లకు సమాచారం ఇవ్వండి.
- కుటుంబ సమేతంగా నాగేంద్రుడికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 05 :**ప్రజలందరిపై నాగేంద్రుడి ఆశీస్సులు ఉండాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు.మంగళవారం నాగుల చవితి సందర్భంగా కుటుంబ సమేతంగా వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టలో పాలు వేసి నాగదేవ తను ఆరాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగదేవతను ఆరాధించడం మన హిందూ సంప్రదాయమన్నారు. ప్రపంచం లో పశుపక్షాదులన్నీ మానవాళితోపాటు జీవించే హక్కు ఉందన్నారు. పాములు కూడా పర్యావరణంలో భాగమేనన్నారు.వాటిని రక్షిం చుకుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. పాములు ఎక్కడైనా కనబడిన వెంటనే వాటికి హాని చేయకుండా జీవీఎంసీ స్నేక్ క్యాచర్లకు సమాచారం అందించాలని కోరారు. కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవ తను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలు గు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వ దినమన్నారు. తన మాతృమూర్తి అమ్మాజీ, సతీమణి ఉషారాణి, సూర్య, సౌందర్యరాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ తో కలిసి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

## సోలార్ కుంభకోణం దారులకు అండగా ఉంటారా ఎమ్మెల్యే గారు!

- అసెంబ్లీకి వెళ్లి ఆదివాసి సమస్యలపై గళం ఎత్తాలి
- ఎమ్మెల్యేను ప్రశ్నించిన దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** గత ప్రభుత్వ కాలంలో 20 కోట్ల 80 లక్షల రూపాయల సోలార్ కుంభకోణం దారులకు కూడా మీరు అండగా ఉంటారా ఎమ్మెల్యే గారు అంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజును సూటిగా ప్రశ్నించారు. మంగళవారం సర్పంచ్ బుజ్జి బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్తు లేని గ్రామాలకు సోలార్ ప్లాంటేషన్లు ఇవ్వటం జరిగిందని ఆ తర్వాత ఆయా గ్రామాలకు అంచెలంచెలుగా విద్యుత్ కలెక్షన్లు ఇవ్వడం జరిగిందని అయితే గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సోలార్ ప్లాంటేషన్లు ఉన్న గ్రామాల్లోకి కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు వెళ్లి ఆయా గ్రామాల ఆదివాసీలను మచ్చిక చేసుకుని ప్రలోభాలకు గురిచేసి పెద్ద ఎత్తున సోలార్ ప్లేట్లను,బ్యాటరీలను అక్రమంగా తరలించి విక్రయించినట్లు తెలిసిందని ఈ సోలార్ కుంభకోణం సుమారు 20 కోట్ల 80 లక్షల రూపాయలు అంచనా ఉంటుందని సర్పంచ్ బుజ్జిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీకు చిత్తశు ద్ధి ఉంటే ఈ మండలం మీద మీకు అభిమానం ఉంటే ఈ కుంభకోణంపై విచారణ చేయించి దోషుల్ని పట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మండలంలో ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలే అయ్యిందని, అప్పుడే విమర్శలు మొదలుపెట్టేసారని, ఇక్కడ విమర్శలు చేయటం కాదు మీకు చేతనైతే అసెంబ్లీకి వెళ్లి ఆదివాసీ సమస్యలపై గళమెత్తలని బుజ్జి బాబు ఎమ్మెల్యేకు డిమాండ్ చేశారు. చౌకబారు విమర్శలు చేసి సమాజంలో చులకన కాకండి అని, మీ చుట్టూ ఉన్న వాళ్ళలో ఎంతమంది నిజాయితీపరులో ముందు తెలుసుకోండి అని హితవు పలికారు.

## ఆదివాసి ఆవేదన దీక్షకు మద్దతు.

గిరిజన సంఘం రాష్ట్ర కమిటి.




**అరకులోయ పెన్ పవర్ 5:**గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిఓ 3 చట్టబద్ధత చేయాలని. ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని. మంగళవారం అరకులోయ ప్రధాన రహదారిలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద ఆదివాసీ ఆవేదన దీక్షలకు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర జిల్లా కార్యదర్శి పి.బాల్దేవ్ మండల అధ్యక్షులు జి.చిన్న బాబు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు స్థానిక పాత్రికేయులతో మాట్లాడాతూ

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నవంబర్ 11 తేది నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలో జిఓ నంబర్ 3 చట్ట బద్ధటకు చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుందని. మెగా డీఎస్సీ ద్వారా ఆదివాసీలకు న్యాయం జరగదని తక్షణమే స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అరకు ఎన్నికల ప్రచార సభలో జిఓ నెంబర్ 3 స్పెషల్ డీఎస్సీ పై ఇచ్చిన హామీని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్షలో పీ.నందో, ఉద్యోగ సంఘం నాయకులు, నిరుద్యోగ యువత, గిరిజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విషమంగా పారిశ్రామిక వేత్త బి.వి.రామారావు ఆరోగ్యం





- వయోభారం కారణంగా మందగించిన అంతర్గత అవయవాల పనితీరు
- మెడికవర్ ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స
- చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న మొట్ట మొదటి వ్యక్తి బి.వి.రామారావు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 5:** ప్రముఖ పారిశ్రామికవేత్త బి.వి.రామారావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆయన వయసు 80 సంవత్సరాలు పైబడడంతో అంతర్గత అవయవాలు సహకరించడం లేదని మెడికవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఇదే విషయమై ఆయన కుమారుడు బి.వి.రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర ను కలిగి ఉన్న బి.వి.రామారావు..1994 డిసెంబర్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న మొట్ట మొదటి వ్యక్తి అని రామ్ పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి కోసం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఎన్నో డిమాండ్లు సాధించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు 3% స్టాంప్ డ్యూటీ వేస్తే పోరాడి ఆ స్టాంప్ డ్యూటీని రద్దు చేయించారని, పారిశ్రామిక ప్రగతి కోసం ఎంతో దోహదపడ్డారని, నాడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ 200 కిలోమీటర్ల పరిధిలో ఆర్డర్లు ఇవ్వాలని సిఎండి జె.మెహరా హయాంలో పోరాటం చేసి విజయం సాధించారన్నారు. తమ తండ్రి వల్ల ఎంతోమంది లబ్ధి పొందారని రామ్ ఈ సందర్భంగా ప్రస్తావించుకున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని అభిమానులు, శ్రేయోభిలాషులకు తెలియజేస్తున్నామన్నారు.

**చంద్రబాబు కోసం పనిచేయడానికి మా నాన్న నా స్ఫూర్తి**

చంద్రబాబు కోసం పనిచేయడానికి మా నాన్న నా స్ఫూర్తి, చంద్రబాబుతోనే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం అని నమ్మానని రామ్ తెలిపారు. అందుకే 2024 ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే.. మా నాన్న లక్ష్యాన్ని నిలబెట్టడం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తిరుగుబాటు చేశానని తెలిపారు. ఈ క్రమంలోనే 9 పాటలు రాయించి ప్రజల్లో చైతన్యాన్ని కల్పించానని.. అలాంటి తమ తండ్రి పరిస్థితి విషమంగా మారడంతో దుఃఖాన్ని భరించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్పంచ్ వనపల కాసులమ్మ సారాధ్యంలో మంచినీటి కుళాయిల ప్రారంభం







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచులా పంచాయతీలో పలు గ్రామాలలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ వైసిపి నాయకులు కూటమి నాయకుల సమక్షంలో మంచినీటి కుళాయిలను ప్రారంభించారు.ఈతల బంధ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా,గున్న మామిడి వీధి గ్రామంలో పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి కొళాయిలను స్థానిక సర్పంచ్ కాసులమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మంచినీటి కొళాయిలను సక్రమంగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా, కొర్ర రఘునాథ్,వైసిపి నాయకులు గెమ్మెలి జోగిరాజు,వనపల రాజేష్,కంకిపాటి నడిపి పడాల్,ఎస్ లక్ష్మణరావు,అరడ సత్తిబాబు,జానకిరామ్,నర్సి కృష్ణ, కూటమి నాయకులు పి కొండబాబు,గొర్లె వీర వెంకట్,కొయ్యం బాలరాజు,రఘువంశీ,భూపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ పి.ప్రేమానందం కు అభినందనలు తెలిపిన ఏయూ విద్యార్థి నాయకులు



**విశాఖతూర్పు, పెన్ పవర్ నవంబర్ 5:** పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్. ఓ. డి ప్రొఫెసర్:పి.ప్రేమానందం గారిని మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీత ఒక అవలోకన అనే పుస్తకాన్ని అందజేసి రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా నియమితులైనందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: యు. నాగరాజు మాట్లాడుతూ రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ లో ఏటువంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రొఫెసర్: ప్రేమానందం సానుకూలంగా స్పందించి కచ్చితంగా విద్యార్థులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని ఎటువంటి ఇబ్బందులు రాకుండా విద్యార్థులకు హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల అభ్యున్నతి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కమిటీ నాయకులు జె.అభిషేక్, కె. శివ రాజ్ కుమార్, కె.కంజీరా, శివా రెడ్డి,సందీప్, నూతన్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు: ఎంపీ శ్రీ భరత్







**విశాఖదక్షిణం పెన్ పవర్ నవంబర్ 5:**నాగుల చవితి సందర్భంగా విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి జగదాంబ జంక్షన్లో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ నాగదేవత పూజలో పాల్గొని ప్రజా శ్రేయస్సు కోసం ప్రార్థన చేశామని తెలిపారు..

ఆయనతో పాటు టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్, 31వ వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జీఓ నెంబర్-3 చట్టబద్ధతకై అసెంబ్లీలో తీర్మానించాలి.

ఆదివాసీ గిరిజన సంఘం.




**అరకు లోయ పెన్ పవర్ 5:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డీఎస్సీతో పాటు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జీఓ -3 చట్టబద్ధతపై కల్పించాలని గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అరకులోయలో నిరసన వ్యక్తం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ జీఓ-3 చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని. రాష్ట్రంలో జనరల్ డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేస్తున్నా నేపథ్యంలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయాలని. ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని. నవంబర్ 11 తేదీ నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసులకు 100 రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

గిరిజన గురుకులాలు,గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ అక్షయపాత్ర ఫౌండేషన్ కు అప్పగిస్తే నష్టం జరుగుతుందని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండల అధ్యక్షులు జి చినబాబు,మగ్గన్న,ప్రసాద్, కృష్ణ, రాజు, శిరలాల్, జానీబాబు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనకు ఈనెల 4వ తారీఖు సోమవారం విచ్చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి తో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు మండల సమస్యలను వివరించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీమతి కోరెడ్ల విజయ గౌరినే గెలిపించండి - ప్రొ. కె ఎస్ చలం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 5:** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా యూటీఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయ గౌరీ గారిని గెలిపించాలని ఈ రోజు విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం చేశారు. ఆరు జిల్లాల నుండి వచ్చిన వివిధ ఉపాధ్యాయ ప్రతినిధుల సమావేశంలో ప్రొఫెసర్ కె ఎస్ చలం గారు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీనిని కాపాడుకోలేకపోతే రాబోయే కాలంలో దేశాభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఏ దేశమైనా ముందుకు కదలాలంటే విద్యారంగం కీలకమని తెలుపుతూ, అటువంటి విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నేడు ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకే నెట్టబడిందని రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదని తెలుపుతూ ఉత్తరాంధ్ర వాణి చట్టసభల్లో వినిపించాలంటే ఆమెను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. జీవో 117 ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తోందని పేర్కొన్నారు. దీనిని నిలవరించారంటే పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి విజయ్ గౌరి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ సభలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవి ఎస్ శర్మ, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల కార్యదర్శి శ్రీ కాంతారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఐద్వా కార్యదర్శి వై. సత్యవతి, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాన కార్యదర్శి ఎ. అజ శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు రాము, చౌదరి రవీంద్ర, నాగమణి, కిషోర్ కుమార్, రెడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవంలో చింతపల్లి ఈఎంఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి,పెన్ పవర్,నవంబర్ 5:** ఐదవ రాష్ట్రస్థాయి సంస్కృతిక ఉత్సవాలు అరకులో ఘనంగా జరిగాయి. అరకులో జరిగిన వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రస్థాయిలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి కి చెందిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఎనిమిది బహుమతులు లభించాయి.రాష్ట్రస్థాయి హిందీ డిబేట్ గాను సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని గుల్లెలి చరణ్ లిఖిత్ పొందగా జూనియర్స్ విభాగంలో కే అమృత ప్రథమ బహుమతి పొందారు. వీరితో పాటు పలువురు బహుమతులు పొందారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈఎంఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందిస్తున్నారు.గుల్లెలి చరణ్ లిఖిత్ తో పాటు మరొక నలుగురు విద్యార్థులను వివిధ విభాగాలలో ఒడిస్సా లోని భువనేశ్వర్ లో నిర్వహించే నేషనల్ కు పంపిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జయంత్,హరి,నాయుడు, హర్ష లతోపాటు పాఠశాలలను ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లంగుపర్తి పీహెచ్సీ లో ఆశా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం..



**అనంతగిరి, పెన్ పవర్ నవంబర్ 05 :** మండలంలోని లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మంజు భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆశా కార్యకర్తలకు డాక్టర్ అరుణ్ ప్రకాష్ ద్వారా ఆయుష్ చికిత్స ఉపయోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఆయూష్ ప్రకాష్ మాట్లాడుతూ బిపి, షుగర్ వంటి వ్యాధులకు ముఖ్యంగా ఇంటి వైద్యం ఎలా ఉపయోగించాలి. దానిలో ఏ మందులు ఆవశ్యకత ఉన్నాయని విషయాలు వివరించడం జరిగింది. అలాగే యోగ, ధ్యానం,వ్యాయమం ఆరోగ్య జీవన విధానాలు గురించి క్లుప్తంగా ఆశా కార్యకర్తలకు వివరించడం జరిగింది. కరపత్రాలు ద్వారా పుస్తకాల ద్వారా గ్రామస్థాయిలో ప్రాథమికంగా వచ్చే వ్యాధులకు హెర్బల్ ప్రోడక్టు ఉపయోగించి ఎలా నయం చేయాలో అందరికీ వివరించడం జరిగింది. కార్యక్రమంలో డి డి ఓ రాకేష్ కుమార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి,ఎం పి హెచ్ ఈ ఓ సంజీవరావు, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన







**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 5:** శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం లొ ప్రతి నెలలో మొదటి మంగళవారం నిర్వహించు లక్ష కుంకుమర్చన పూజ మంగళవారం నిర్వహించారు. ఈ పూజలో కార్యనిర్వాహనాధికారి శ్రీమతి కే. శోభరాణి పాల్గొన్నారు. మరియు ప్రతి మంగళ వారం నిర్వహించు స్వర్ణ పూష్ప అర్చన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు మరియు వేద పండితులు, అర్చకులు, దేవాలయ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి

నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసిన నగర మేయర్ దంపతులు



**విశాఖతూర్పు, పెన్ పవర్ నవంబర్ 5:** నాగుల చవితి నాడు నాగదేవతను పూజించడం మన హిందూ సంప్రదాయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మంగళవారం నాగుల చవితి సందర్భంగా ముడసరిలోవ ప్రాంతంలో మేయర్ దంపతులు పుట్టలో పాలు పోశారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినం. ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

## "పివిటీజి" లు జన్ మన్ గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలి.

- మండల గృహ నిర్మాణ శాఖ అధికారి గోవింద్.

**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 5:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పివిటిజి లబ్ధిదారులకు మంజూరు చేసిన జన్ మన్ పథకం ద్వారా గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల గృహ నిర్మాణ శాఖ అధికారి గోవింద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అంతాడ పంచాయితీ శివారు గ్రామాలైన టేకూరాయి, గంపారాయి,తోపాటు మర్రివాడ పంచాయితీలో నిమ్మలగొంది లో పనులు ప్రారంభించిన లబ్దిదారుల గృహాలను డిజిటి అసిస్టెంట్ దినేష్, ఏఈ గోవింద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గృహాల పివిటిజి లబ్ధిదారులు పునాదులు తీసి,రాయి నింపిన నూతన గృహాలను తనిఖీ చేశారు.అనంతరం ఏఈ గోవింద్ వారితో మాట్లాడుతూ... ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వేగంగా నిర్మిస్తే తక్షణమే తగిన పెమెంట్ బ్యాంకు అకాంట్లో వేస్తామనిఅన్నారు.నిమ్మలగొందిలో నిర్మాణ దశలో ఉన్న 3, అంతాడ పంచాయితీలో మంజూరైన 48 ఇండ్ల లో 16 పునాదులు వేసిన వాటిని పరిశీలించారు. జన్ మన్ ఇండ్ల మంజూరైన వారంతా వేగవంతం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంతాడ ఇంజీరిరింగ్ అధికారి సింహాచలం డిజిటల్ అసిస్టెంట్ దినేష్ లు పాల్గొన్నారు.



## వాసవీ వర్తక సంక్షేమ సంఘం నిర్వహించిన పిక్నిక్ లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం పెన్ పవర్ నవంబర్ 5:** వాసవీ వర్తక సంక్షేమ సంఘం చెంగళరావు పేట, గొల్లవీధి ఆధ్వర్యంలో ఎం జి ఎం పార్క్ లో నిర్వహించిన వనబోజన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కమిటీ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజ చేసి ,అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా అందరిలో ఐకమత్యం కలిగి, అందరం ఒకటే అనే భావన ఉత్పన్నం అవుతుందని అన్నారు. అదేవిధంగా గడిచిన ఎన్నికలలో కమిటీ సభ్యులతో పాటు, ప్రజలు తన వెన్నంటే నిలిచి, భారీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.వర్తకులకు ఎలాంటి సహకారం కావాలన్నా తనని సంప్రదించాలని ,వ్యాపారం చేయుటకు ఎలాంటి అడ్డంకులను వున్న తమ దృష్టికి తీసుకురావాలని, ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా కమ్యూనిటీ భవనం నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వారితో కలసి వనభోజనం చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ శ్రీను,వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, సెక్రెటరీ గోవింద్, జాయింట్ సెక్రెటరీ మంగరాజు, క్యాషియర్ ప్రకాష్, కమిటీ సభ్యులు మధు, శ్రీను, సురేష్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, నూకరాజ పాల్గొన్నారు..

## సత్యం మాస్టారు ఇకలేరు

- మాజీ మంత్రి ఉమ్మడి విశాఖ జిల్లా సీనియర్ నాయకులు రెడ్డి సత్యనారాయణ మరణం దిగ్భ్రాంతికరం
- మనం అందరం ముద్దుగా పిలుచుకునే సత్యం మాస్టర్ గారు మన మధ్య లేరు అనే వార్త తీవ్రంగా కలచివేసింది
- మాస్టర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపిన అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్



**రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి నవంబర్ 5:** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పెదగోగాడకి చెందిన మాజీ మంత్రివర్యులు ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు రెడ్డి సత్యనారాయణ మాస్టర్ మంగళవారం ఉదయం ఆయన స్వర్గస్తులయ్యారనే వార్త తీవ్రంగా కలిసి వేసిందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ తెలిపారు.ఒకే నియోజకవర్గం నుంచి వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకులు అని స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన 1983 నుండి 2004 వరకు 5 సార్లు ఎమ్మెల్యే గా మరియు పశు సంవర్ధక మత్స్య పరిశ్రమ శాఖ మాత్యులు గా మరియు రాష్ట్ర అంచనాలు కమీటి చైర్మన్ గా టిటిడి బోర్డు సభ్యులు గా రెండు సార్లు,టిడిపి ఎల్పి రాష్ట్ర ఉపనాయికుడుగా అనేక సేవలందించిన గొప్ప నాయకులు అనారోగ్య కారణాలతో స్వగ్రామం పెదగోగాడలో ఆయన తుదిశ్వాస విడిచారు అనే వార్త తెలిసి ఎంతో బాధించింది అని తెలిపారు.అనకాపల్లి ఎం.పీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మాడుగుల నియోజకవర్గంలో ముందుగా మాస్టర్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిరాడంబర జీవితాన్ని గడిపిన ప్రజల మనిషిగా,ఎక్కడికైనా కాలినడకన, సాధారణ బస్సుల్లోనే ప్రయాణించే ఆయన తీరు ఎందరికో ఆదర్శము అన్నారు.నిరాడంబరత్వానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అయిన మాస్టర్ గారు మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అని పేర్కొన్నారు.రాజకీయ నాయకులుగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు.ఈ బాధాకరమైన సమయంలో దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, రెడ్డి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

- పుట్టలదగ్గిర ప్రత్యేక పూజలు



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 05:**నాగులచవితి సందర్బంగా పుట్టలు దగ్గిర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం కుటుంబసభ్యులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ నాగులచవితి అంటే నాగదేవతను ఆరాధించే పండుగా అని కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగో రోజు అంటే చతుర్ధి నాడు నాగుల చవితి జరుపుకుంటారని. పుట్ట వద్దకు వెళ్లి పాలు, గుడ్లు,కుంకుమ,పసుపు, విభూతి, బెల్లం, నల్ల నువ్వులు మిశ్రమాలతో తయారు చేసిన పదార్థాలతో నైవేద్యం సమర్పిస్తారని. ఆ నాగేంద్రుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోండా అప్పలనాయుడు, సూరిబాబు, నాగరాజు, రవి,శివ, జగదీశ్, సునీల్,దేవి, లక్ష్మి, పెంటమ్మ, రంభయ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "మండలం"లో ఘనంగా "నాగుల చవితి" వేడుకలు.



**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 6** మండలంలో నాగుల చవితి వేడుకలు మంగళవారం వాడ వాడలా అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు కొయ్యూరు లో పాడేరు జిల్లా టీడీపీ టిఎన్ టీయుసి ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి , నాగేశ్వరావు,మొట్టడం చిన్న దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాగుల చవితి వేడుకలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో శోభయుక్తంగా వివిధ గ్రామాల్లో కార్తీక శుద్ధ చవితి పురస్కరించుకుని ఇంటిల్ల పాటి కుటుంబం అంతా కలిసి ఒకేచోటకు వెళ్లి గ్రామ శివార్లు,పొలాల్లో పుట్టల్లో పాలు,గుడ్లు వేసి నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిపారు.నాగేంద్రునికి ప్రత్యేక పూజలు గావించి పసుపు కుంకుమలతో హారతి పట్టి తమకుఉన్నదోషాలను,తొలగించాలంటూ వేడుకలు జరిపారు.నడింపాలెంలో పందాల శివ,పాలపర్తి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఆ గ్రామం అంతా ఒకే చోట జరిపిన నాగుల చవితి వేడుకలు చూపరులను ఆకర్షించాయి.శరభాన్నపాలెం, రాజేంద్రపాలెం, బాలరం, కంటారం, మంప,రేవాళ్ళు తదితర గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## చింతపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలలో బహుమతులు :- ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్05:**అరకులో నిర్వహించిన ఐదవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవలలో చింతపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థులు 8 బహుమతులు గెలుపొందారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు. అరకులో నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవలలో గెలుపొంది పాఠశాలకు చేరిన విద్యార్థులకు సోమవారం ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకులో నిర్వహించిన ఐదవ రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవలలో చింతపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థి గుల్లెలి చరణ్ లిఖిత్ సీనియర్స్ కు నిర్వహించిన హిందీ డిబెట్ విభాగంలో ప్రథమ బహుమతి పొందగా, జూనియర్స్ విభాగంలో కె అమృత ప్రథమ బహుమతి పొందిందని, వివిధ విభాగాలలో మరో ఆరుగురు బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గుల్లెలి చరణ్ లిఖిత్ తో పాటు మరో నలుగురికి ఒడిస్సా, భువనేశ్వర్ లో జరిగే నేషనల్ స్థాయి పోటీలకు పంపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంత్ హరి, నాయుడు, హర్ష, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. కాగా చౌడుపల్లి పంచాయితీ బయలకించంలోని రత్నగిరి కాలనీ గ్రామానికి చెందిన గుల్లెలి దామోదరం కుమారుడు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందడంతో ఆ గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జీవో నెంబర్ 3ను పునరుద్ధరించిన తర్వాతే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేసిన వైసిపి ఎంపీ,ఎమ్మెల్యే ఎమ్మెల్సీ**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 5:** జీవో నెంబర్ మూడును పునరుద్ధరించిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరస విశ్వేశ్వర రాజు, అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజారాణి, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు కోరారు.వారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెనక్కి తీసుకొని జీవో నెంబర్ 3 పునరుద్ధరించిన తర్వాత విడుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. మెగా డీఎస్సీ వల్ల గిరిజనులకు మేలు జరగాలంటే జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని లేదా ప్రత్యామ్నాయంగా గిరిజనుల కొరకు వేరొక జీవోను అమలు చేసి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గిరిజన ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్కు సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాటు అంతర్గత శక్తి కోసం





- శక్తి ఉపాసన దీక్ష
- శ్రీ స్వరూపానంద స్వామి వెల్లడి

**విశాఖపశ్చిమం, పెన్ పవర్ నవంబర్ 5:**
విశాఖ శ్రీ శారదా పీఠం ప్రధాన ఉద్దేశం ధర్మ పోరాటం, సనాతన వ్యాప్తి తో పాటు అంతః జ్ఞానం అన్వేషణ అని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు వెల్లడించారు. మానవాళికి అసలైన జ్ఞానం అందించేందుకు ఇదే గంగా నది ఒడ్డున.. హృషీకేశ్, కాశీ వంటి క్షేత్రాలలో అనేక సంవత్సరాల పాటు అన్వేషణ చేసి, అధ్యయనం చేసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికం గా అద్వైత సిద్ధాంత వ్యాప్తి కోసం, సామాజికంగా బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా గిరిజన వర్గాల కోసం విశాఖ శ్రీ శారదాపీఠం తరతరాల పాటు నిలిచి ఉంటుందని ఆయన అన్నారు. రాగల ఏడాది కాలం పాటు అంతర్గత శక్తిని పెంపొందించుకునేందుకు అమ్మవారి ఉపాసనతో కూడిన మహా శక్తి దీక్షను చేపడుతున్నట్లు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వెల్లడించారు. ఈ శక్తినంతటినీ రాగల కాలంలో శ్రీ శారదాపీఠం అజేయంగా వెలుగొందేందుకు వెచ్చిస్తానని వివరించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి షష్టి పూర్తి సందర్భంగా ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి
పాదపూజ నిర్వహించారు. మహా గురువులతో తమ అనుబంధాన్ని ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి మననం చేసుకొన్నారు. శ్రీ చరణుల స్ఫూర్తి కి అనుగుణంగా భక్త కోటి అభ్యుదయం కోసం విశాఖ శ్రీ శారదాపీఠం మరింతగా కృషి చేస్తుందని వెల్లడించారు. ధర్మం కోసం సనాతన మార్గం కోసం తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైసూర్ గణపతి సచ్చిదానంద సరస్వతీ పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్త విజయానంద సరస్వతి.. విశాఖ శారదా పీఠం సేవలను ప్రశంసిస్తూ పీఠాధిపతులకు స్వయంగా శుభాభినందనలు తెలియజేశారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన హర్యానా పీఠం గోమతి మాతాజీ, ఉత్తరప్రదేశ్ విధురాశ్రమం అధిపతి కుమారానంద గిరి స్వామి, అవధి ప్రాంతం నుంచి సర్కార్ జీ, రిషికేశ్ సచ్చిదానంద ఆశ్రమం స్వామీజీ తదితరులు శుభాభినందనలు తెలియజేశారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి పంపించిన సందేశాన్ని కంచి పీఠం ప్రతినిధి అందజేశారు. ఈ పాదపూజలో పీఠం పాలిత దేవాలయాల పాలక మండళ్ళు, అర్చక స్వాములు, అనేక మంది భక్తులు పాలు పంచుకున్నారు.
కాశీలో కార్తీకం ముగింపు రోజు కాశీ విద్వత్ పరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు. ఉత్తర దక్షిణ భారతదేశాల భక్తుల కలయిక, సాంస్కృతిక మేళవింపు విశాఖ శ్రీ శారదాపీఠం ద్వారా సాధ్యమైందని కాశీ విద్వత్ పరిషత్తు ఆనందాన్ని వ్యక్తం చేసింది. కాశీ లో కార్తీకం కార్యక్రమం నిర్వహించినందుకు అభినందనలు తెలియచేసింది.
శ్రీ చరణుల షష్టిపూర్తి సందర్భంగా ఆయుష్య హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అర్చించేందుకు సర్ప స్వరూప మానసా దేవి యంత్రానికి పీఠాధిపతులు పూజలు చేశారు. భక్తకోటికి అన్నింటా జయం కలగాలని ఆకాంక్షిస్తూ సీతారామ చంద్రుల కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్త కోటితో ప్రాంగణం అంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమం మేనేజింగ్ ట్రస్ట్ వీవీ సుందర శాస్త్రి, కంచి పీఠం మేనేజర్ సుబ్రమణియన్ మణి, ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ తదితరులు పాలుపంచుకున్నారు.





## ఏజెన్సీలో ఉపాధ్యాయ ఉద్యోగుల సాధన కోసం ఆదివాసుల ఆవేదన దీక్ష





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా గ్రామంలో ఆదివాసి నిరుద్యోగుల ఆవేదన దీక్షను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా పలు డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది. ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగాలు అన్ని ప్రభుత్వ నియామకాల్లో ఆదివాసి అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, అలాగే జీవో నెంబర్ మూడును పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం మద్దతు ప్రకటించి, మధ్యాహ్న భోజన సమయం వేల దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండలంలోనున్న విద్యావంతులు, నిరుద్యోగులు పాల్గొని దీక్షా శిపురాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసి నిరుద్యోగ యువకులు, మడపల సోమేశ్ కుమార్,నారాయణరావు, సీమోన్,గాబ్రియేలు, రాజు బాబు,గోపాలరావు, విష్ణుమూర్తి, మధుసూదన్ రావు,బాలకృష్ణ,ధారబాబు, జోగేశ్వరరావు,అప్పారావు, బిజెపి పార్టీ అరకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ముంచంగిపుట్టులో మండల సచివాలయం ఉద్యోగుల సంఘం ఏర్పాటు

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కొమ్ము సాయికుమార్, జనరల్ సెక్రటరీ గా పాంగి మనోజ్ ఏకగ్రీవ ఎన్నిక.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 05.**
ముంచంగిపుట్టు మండలంలో సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో సచివాలయ ఉద్యోగులు అందరూ ఏకాభిప్రాయంతో "ముంచంగిపుట్టు మండల సచివాలయ ఉద్యోగుల సంఘాన్ని" ఏర్పాటు చేసుకున్నారు. ఈ సచివాలయ ఉద్యోగుల సంఘంలో అధ్యక్షునిగా కొమ్ము సాయికుమార్, జనరల్ సెక్రటరీగా పాంగి మనోజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండల సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాత్రికేయులతో మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులు తమను అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు మండల సచివాలయ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. మండలంలో గల సచివాలయ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన సంఘం తరపున పరిష్కరిస్తామని, సంఘం నియమ నిబంధనలకు లోబడి అందరూ పని చేయాలని సూచించారు. సచివాలయం ఉద్యోగుల సంఘం ఏర్పాటులో కమిటీ సభ్యులను కూడ ఎన్నుకోవడం జరిగిందని వారి వివరాలను వెల్లడించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌరవ అధ్యక్షులుగా వుబ్బేటి నరేష్ కుమార్, వి పద్మారావు నాయుడు. ఉపాధ్యక్షులుగా జి రమేష్, కే డాలిమ్మ. ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కిల్లో గణపతి, వరుణ్ బాబు, కే భార్గవి, కే సుజాత. ట్రెజరర్ గా గంగాధర్. టెక్నికల్ సెక్రటరీ గా గలిత్ ఎన్నిక కాబడ్డారని అన్నారు. వీరితో పాటు క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా చెండ రుక్మిణి, వి వీరయ్య, ఎస్ సంధ్య, వి రాజుబాబు, ఆర్ తరుణ్, కే బుద్దు ఎన్నికయ్యారు అన్నారు. ఉద్యోగుల సంక్షేమ సహాయకులుగా భాస్కర్, ధనలక్ష్మి, కొండబాబు, ఏం గౌరమ్మ ఎన్నికయ్యారని, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులుగా వి శివలింగం, గోపాల్, కే మచ్చేబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## డీఎస్సీ రెండో బ్యాచ్ ఉచిత డెమో :-కింగ్స్ అకాడమీ సంస్థ చైర్మన్ బ్రదర్ డెన్నీ:-




**చింతపల్లిపెన్ పవర్ నవంబర్05:-** డి ఎస్ సి 2వ,బ్యాచ్ తరగతులు ఈనెల 11 ఉదయం ఉచిత డెమో తరగతి తో ప్రారంభం అవుతాయని,తక్కువ ఫీజులతో అత్యుత్తమ బోధన సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కింగ్స్ అకాడమీ సంస్థ చైర్మన్ బ్రదర్ డెన్నీ కోరారు.
ఉపాధ్యాయ ఉద్యోగాలకు సిద్ధపడుతు న్న నిరుద్యోగులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తాము నిర్వహించిన
డి ఎస్ సి మోడల్ టెస్ట్ లో మొత్తం 35 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. వారిలో 130 మార్కులతో షేక్ రెహమా తునీషా ప్రథమ స్థానంలో నిలిచి రూ.10 వేలు,119 మార్కులతో జల్లి బాబ్జీ ద్వితీయ స్థానంలో నిలిచి రూ.5 వేలు నగదు బహుమతులు పొందారన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ జోసెఫ్, ఇంచార్జ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 05 :** విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ అధ్యక్షులు, విశాఖపట్నం వారి ఆధ్వర్య ములో డిసెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం, బాధితుల పరిహార పథకం, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, నివారణ, నిషేధం మరియు పరిహార చట్టం 2013, అనే అంశాలపై అవగా హన సదస్సు నూతన న్యాయ స్థాన భవన సముదాయంలో గల సమావేశ మందిరం లో నిర్వహించారు. ఈ కార్యక్రమములో గౌరవ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ అధ్యక్షులు ఆలపాటి గిరిధర్ పాల్గొని అధ్యక్షసన్యాసం చేసారు. ముందస్తు అరెస్ట్, అరెస్ట్ మరియు రిమాండ్ దశ లో న్యాయ సహాయం, బాధితుల పరిహార పరిహార పథకం 2015, ప్లీ బార్ గేయి నింగ్ తదితర అంశాలలో న్యాయ స్థానాలు, పోలీస్ లు, ప్రాసిక్యూటర్ లు, కక్షిదారుల యొ క్క పాత్ర మరియు సమన్వయం మరియు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నివారణ చట్టం 2013 తదితర అంశాలపై విపులంగా వివరించా రు. ప్లీ బార్-గేయినింగ్ ద్వారా విదేశాలలో 98% కేసులు పరిష్కారం అవుతుండగా, మన దేశం లో కేవలం 1% లేదా 2% మాత్రమే కేసులు పరిష్కారం అవుతున్నట్లు తెలిపారు.నగర పోలీస్ కమీషనర్. శంక బ్రత బగ్చి మాట్లాడు తూ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నివారణ చట్టం 2015 సంబంధించిన తీవ్రమైన కేసులలో తప్పు చేసిన ఉద్యోగుల విషయంలో శాఖాప రమైన విచారణ లేకుండా ఉద్యోగం నుంచి తొలగించవచ్చున్నారు.

ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి యం. వెంకట రమణ, కుటుంబ న్యాయ స్థానం న్యాయ మూర్తి రాధా రత్నం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. వెంకట శేషమ్మ, అదనపు జిల్లా న్యాయ మూర్తులు, సీనియర్ సివిల్ న్యాయ మూర్తులు, జూనియర్ న్యాయ మూర్తులు, మేజిస్ట్రేట్ లు, విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు ఇతర ప్రాసిక్యూ టర్లు ప్రభుత్వ న్యాయ వాదులు, న్యాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అదనపు జిల్లా న్యాయ మూర్తులు, సీనియర్ సివిల్ న్యాయ మూర్తులు, జూనియర్ న్యాయ మూర్తులు, మేజిస్ట్రేట్ లు దృశ్య శ్రవణ మాధ్య మం ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## మా పంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయండి.

- ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ను లిఖితపూర్వకంగా కోరిన వైకాపా ఎంపీటీసీ సభ్యులు లోవరాజు, మోహన్ రావు, భీమారావు, వైకాపా నాయకులు గణబాబు, బెన్నా స్వామి.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 05 :-** చింతపల్లి, జీ కే వీధి మండలాలలోని వివిధ పంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కొమ్మంగి, గొంది పాకల వైకాపా మండల కన్వీనర్ పాంగి గణబాబు, పెద బరడ, గొందిపాకల, జీ కే వీధి మండలం దామనా పల్లి పంచాయతీ లకు సంబంధించిన ఎంపీటీసీ సభ్యులు పొట్టిక లోవరాజు, తాంబేలి మోహన్ రావు, జీకే వీధి మండలం ఎంపీటీసీ కొర్ర భీమారావు లు అన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వారి వారి పంచాయతీలలో నెలకొన్న సమస్యలతో పాటు చింతపల్లి, జీ కే వీధి మండలాల అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను వినతి పూర్వకంగా కోరారు. సానుకూలంగా స్పందించిన ఆమె సమస్యల పరిష్కారానికి జిల్లా పరిషత్ నుంచి నిధులు కేటాయించి మన్య ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

- జీవో నెంబర్ 3 అమలు చేశాకే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి.
- వైసిపి ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీలు మీడియా సమావేశం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 5:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, అరుకు ఎంపీ డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు మీడియాతో అన్నారు. పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజుతో పాటు ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు,అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకుడు చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారానికి ముందు ఏజెన్సీ అరకు ప్రాంతం వచ్చి బహిరంగ వేదికగా గిరిజన ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు.జీవో నెంబర్ 3 అమలు చేస్తానని హామీ ఇచ్చారని,ప్రభుత్వం రేపు విడుదల చేస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే ఆలోచనలో ఉన్నారని,5 వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు సర్వ అధికారాలు కలిగి ఉంటాయి కనుక అలాంటి ప్రాంతంలోనే చట్టాలు కొల్పోతుంటే గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు గిరిజన ప్రాంత ప్రజలకు మేలు జరగాలంటే కచ్చితంగా జీవో నెంబర్ 3 ని అమలు చేయాలని లేనిపక్షంలో దానికి ప్రత్యామ్నాయంగా మరొక జీవో ని ఏర్పాటు చేశాకే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు.లేని పక్షాన గిరిజన ప్రాంత ప్రజలంతా కూడా ఈ ప్రభుత్వంపై ఉద్యమాలు తిరుగుబాటు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్,మాజీ ఎంపీపీ వంతల బాబూరావు,ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కిల్లు కోటిబాబు,కూడా సురేష్ కుమార్,మాజీ జెడ్పీటీసీ కొర్రా కాసులమ్మ,మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్నా పాత్రుడు,కూడా సుబ్రహ్మణ్యం,జామిగూడ సర్పంచ్ భుటారి వెంకటరావు నాయకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్రీడా విధానం కొత్త రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనీయం.

- పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు



**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 05 :** ఆంధ్ర ప్రదేశ్ యొక్క కొత్త క్రీడా విధానం కొత్త రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనీయం.నారా చంద్రబాబు నాయుడు క్రీడలను ఆర్థిక వృద్ధి సాధించే సాధనంగా పరిగణించడంపై తన అభిప్రాయాలను మళ్ళీ నిర్ధారించారు. చట్టసభ సభ్యుల చేత పట్టించుకోని అంశం నుండి మా ప్రాంతానికి గౌరవం తీసుకొచ్చే స్థాయికి తీసుకు వచ్చారు. ఆయన జాతీయ క్రీడలను తీసుకు వచ్చినంతే కాక, ప్రపంచ సైనిక క్రీడల వంటి అంతర్జాతీయ ఈవెంట్లను కూడా మా కలిసిన రాష్ట్రానికి తీసుకొచ్చారు. మా రాష్ట్రంలో మరి న్ని ఈవెంట్లను తీసుకురావ డానికి, క్రీడా మౌలిక వసతులను మెరుగుపరచడానికి ఎదురుచూ స్తున్నాం. వివిధ క్రీడా సంస్థల మధ్య ఏకాభిప్రా యం తీసుకురావడం, క్రీడా విజయాలకు ప్రో త్సాహకాలు మరియు రిజర్వేషన్లు ప్రకటించడం అభినందనీయం. ముఖ్యమంత్రి కి, క్రీడా శాఖ మరియు ఎస్.ఏ ఏ.పి కి క్రీడా కుటుంబం తరఫు న ధన్యవాదాలు.

## ఎల్లవరం కట్టు వీధి గ్రామంలో పర్యటించిన జనసేన నాయకులు

**గ్రామ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామన్న గొర్లే వీర వెంకట్**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ ఎల్లవరం కట్టువీధి గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు సందర్శించటం జరిగిందని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీర వెంకట్, మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు తెలిపారు. గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తమ సమస్యలు పట్టించుకున్న నాథుడే లేదని, గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు మరచిపోయారని, ముఖ్యంగా అరగడపల్లి మరియు ఎల్లవరం కట్టువీధి మూడు గ్రామాలకు ప్రధానంగా రోడ్డు సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు వెల్లడించారని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వీర వెంకట్ తెలిపారు. డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించడంలో గత పాలకులు విస్మరించారని, గ్రామస్తులు తమ బాధలను మా వద్ద విన్నవించుకున్నారని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారని వారు మీడియాకు తెలిపారు. గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు గ్రామస్తులతో మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులుగా మీ సమస్యలు తెలుసుకోవటానికి రావడం జరిగిందని, మీరు తెలియపరిచిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టి మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని, మీ గ్రామానికి ఎటువంటి సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకు రావాలి అని మీకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే విధి జనసేన పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానియేల్, బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు కూడా మధు,గుండ్ల రఘువంశి, అరడ కోటేశ్వరరావు, పనసల ఈశ్వర్,కొర్ర రాజు, గమ్మెల ఏసుబాబు, మొట్టడం వెంకటేష్,గేమ్మెల చిన్న, నాడెలా సత్యారావు, టిడిపి ప్రధాన కార్యదర్శి పోత్తూరు కొండలరావు, టిడిపి నాయకులు ముర్ల భూపతి,మరియు గ్రామస్తులు పండన్న,చిట్టిబాబు, బుజ్జిబాబు,దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

- 87 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మంది కంటిచూపు సమస్య ఉన్నట్లు గుర్తింపు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 05.**
ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్విన్స్, ఎన్ఆర్ఐ ఆసుపత్రిలు సంయుక్తంగా నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాని విశేష స్పందన లభించింది. నేత్ర వైద్య సహాయకులు ఎం కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 87 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు గీతాంజలి, సంతోష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని వివిధ గ్రామాల నుండి కంటి చూపు సమస్యతో బాధపడుతున్న 87 మంది పాల్గొనగా 15 మంది కంటి చూపు సమస్యతో బాధ పడుతున్నట్టు గుర్తించామని వారన్నారు. కంటి శస్త్ర చికిత్స నిమిత్తము క్విన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రిలలో తరలించామని తెలిపారు. శాస్త్ర చికిత్స అనంతరం కళ్ళజోళ్ళు ఉచితంగా వారు అందిస్తారని, వారిని మరల తిరిగి తీసుకువస్తారని తెలియజేశారు.

## వచ్చే ఏడాది పాటు అంతర్గత శక్తికోసం శక్తి ఉపాసన దీక్ష





**విశాఖ శారదాపీఠం శ్రీ స్వరూపానంద స్వామి వెల్లడి**

**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 5 :** విశాఖ శ్రీ శారదా పీఠం ప్రధాన ఉద్దేశం ధర్మ పోరాటం, సనాతన వ్యాప్తి తో పాటు అంతః జ్ఞానం అన్వేషణ అని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు వెల్లడించారు. మానవాళికి అసలైన జ్ఞానం అందించేందుకు ఇదే గంగా నది ఒడ్డున.. హృషీకేశ్, కాశీ వంటి క్షేత్రాలలో అనేక సంవత్సరాల పాటు అన్వేషణ చేసి, అధ్యయనం చేసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికం గా అద్వైత సిద్ధాంత వ్యాప్తి కోసం, సామాజికంగా బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా గిరిజన వర్గాల కోసం విశాఖ శ్రీ శారదాపీఠం తరతరాల పాటు నిలిచి ఉంటుందని ఆయన అన్నారు. రాగల ఏడాది కాలం పాటు అంతర్గత శక్తిని పెంపొందించుకునేందుకు అమ్మవారి ఉపాసనతో కూడిన మహా శక్తి దీక్షను చేపడుతున్నట్లు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వెల్లడించారు. ఈ శక్తినంతటినీ రాగల కాలంలో శ్రీ శారదాపీఠం అజేయంగా వెలుగొందేందుకు వెచ్చిస్తానని వివరించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి షష్టి పూర్తి సందర్భంగా ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి
పాదపూజ నిర్వహించారు. మహా గురువులతో తమ అనుబంధాన్ని ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి మననం చేసుకొన్నారు. శ్రీ చరణుల స్ఫూర్తి కి అనుగుణంగా భక్త కోటి అభ్యుదయం కోసం విశాఖ శ్రీ శారదాపీఠం మరింతగా కృషి చేస్తుందని వెల్లడించారు. ధర్మం కోసం సనాతన మార్గం కోసం తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైసూర్ గణపతి సచ్చిదానంద సరస్వతీ పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్త విజయానంద సరస్వతి.. విశాఖ శారదా పీఠం సేవలను ప్రశంసిస్తూ పీఠాధిపతులకు స్వయంగా శుభాభినందనలు తెలియజేశారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన హర్యానా పీఠం గోమతి మాతాజీ, ఉత్తరప్రదేశ్ విధురాశ్రమం అధిపతి కుమారానంద గిరి స్వామి, అవధి ప్రాంతం నుంచి సర్కార్ జీ, రిషికేశ్ సచ్చిదానంద ఆశ్రమం స్వామీజీ తదితరులు శుభాభినందనలు తెలియజేశారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి పంపించిన సందేశాన్ని కంచి పీఠం ప్రతినిధి అందజేశారు. ఈ పాదపూజలో పీఠం పాలిత దేవాలయాల పాలక మండళ్ళు, అర్చక స్వాములు, అనేక మంది భక్తులు పాలు పంచుకున్నారు. కాశీలో కార్తీకం ముగింపు రోజు కాశీ విద్వత్ పరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు. ఉత్తర దక్షిణ భారతదేశాల భక్తుల కలయిక, సాంస్కృతిక మేళవింపు విశాఖ శ్రీ శారదాపీఠం ద్వారా సాధ్యమైందని కాశీ విద్వత్ పరిషత్తు ఆనందాన్ని వ్యక్తం చేసింది. కాశీ లో కార్తీకం కార్యక్రమం నిర్వహించినందుకు అభినందనలు తెలియచేసింది. శ్రీ చరణుల షష్టిపూర్తి సందర్భంగా ఆయుష్య హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అర్చించేందుకు సర్ప స్వరూప మానసా దేవి యంత్రానికి పీఠాధిపతులు పూజలు చేశారు. భక్తకోటికి అన్నింటా జయం కలగాలని ఆకాంక్షిస్తూ సీతారామ చంద్రుల కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్త కోటితో ప్రాంగణం అంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమం మేనేజింగ్ ట్రస్ట్ వీవీ సుందర శాస్త్రి, కంచి పీఠం మేనేజర్ సుబ్రమణియన్ మణి, ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ తదితరులు పాలుపంచుకున్నారు.



## చిన్న గెడ్డ గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు:- చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత





**చింతపల్లిపెన్ పవర్ నవంబర్ 05:-** చింతపల్లి మేజర్ పంచాయతీ చిన్నగడ్డ గ్రామంలో వీధిలైట్లు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న తరుణంలో గ్రామస్తులు, జనసేన నాయకుడు పండు కలిసి స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతకు సమస్య తెలియజేయగా ఆమె వెంటనే స్పందించి సకాలంలో వీధిలైట్లు వేయించడం జరిగిందిఅందుకు చిన్నగడ్డ గ్రామస్తులు స్థానిక సర్పంచ్ కు ధన్యవాదాలు తెలుపుకున్నారుగ్రామాలలో చీకట్లను పారద్రోలాలనే లక్ష్యంతో ప్రతి వీధిలోను వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని మంగళవారం చిన్నగెడ్డ గ్రామంలో వీధులన్నింటిలో అవసరమైన మేరకు వీధిలైట్లు వేయడం జరిగిందన్నారు. చిన్న గెడ్డ గ్రామంలోనే సుమారు 100 వీధిలైట్లు వేయడం జరిగిందని తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా జరుగుతుంది

-పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే గణేష్ పిలుపు
-అనుమతులు లేవంటున్న పోలీసులు
-నర్సీపట్నంలో హై టెన్షన్



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 04) :**నర్సీపట్నంలో బుధవారం ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట చేపట్టిన శాంతియుత ధర్నాకు పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. మరోపక్క పోలీసులు ఈ ధర్నాకు అనుమతులు లేవని, ఒకవేళ మొండిగా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని పోలీసులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నర్సీపట్నంలో హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది. గబ్బాడ ఇసుక ర్యాంపులో జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టమని ఫిర్యాదు చేస్తే, ఆ పిర్యాదును తుంగలోకి తొక్కి అక్రమార్కులను కాపాడేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గణేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు చేస్తున్న తప్పులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడమే తమ లక్ష్యమని, అందుకే శాంతియుత ధర్నాకు పిలుపునిచ్చామని అన్నారు. సోమవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో కూడా మూడు శాఖల అధికారులు వాస్తవాలు ముందు ఉంచడంలో విఫలమయ్యారని అన్నారు. అక్రమ రవాణాను అడ్డుకొని జరిగిన విషయంపై దర్యాప్తు చేయమంటే, అడ్డుకున్న వైసిపి నాయకులు పైనే కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. రూరల్ సీఐ రేవతమ్మ వ్యవహార శైలికి వ్యతిరేకంగానే ఈ ధర్నా చేపడుతున్నామన్నారు. కేసులకు భయపడేది లేదని అధికార పార్టీ వైఫల్యాలను, అడ్డగోలు దోపిడీలను ఎండ కట్టడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఉమాశంకర్ గణేష్ అన్నారు. మరోపక్క పోలీసులు అనుమతులేని ధర్నాను భగ్నం చేసేందుకు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగు మండలాల నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు సోమవారం జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పి మోహన్ మాటలను బట్టి తెలుస్తుంది. ఇప్పటికే డివిజన్ పరిధిలో సిఐలను, ఎస్ఐలను అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా గబ్బాడ ఇసుక ర్యాంప్ లో దోపిడీ చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను బయటపెట్టే వరకు పోరాటం చేయాలని మాజీ ఎమ్మెల్యే గణేష్ పట్టుదలతో ఉన్నారు.

## బాలుడిని భద్రముగా ఉంచి,అతని తండ్రికి అప్పగించిన

పోలీస్ సిబ్బందిని అభినందించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చీ.



**క్రైమ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 05. :**గత రాత్రి అనంతపురం జిల్లా,గుత్తి నుండి నగరానికి ఒంటరిగా వచ్చిన బాలుడుని గుర్తిం చి, బద్రముగా ఉంచి మంగళవారం అతని తండ్రికి అప్పగించిన నగర పోలీసులు. చదువు ల పై తల్లిదండ్రుల ఒత్తిడి తో విరక్తి చెంది, ఇంటి నుండి పారిపోయి, గత రాత్రి విశాఖ నగర ఆర్.టీ.సీ కాంప్లెక్స్ కు చేరుకొని, ఒంటరిగా బాధపడుతున్న 15 సంవత్సరాల బాలుడిని అక్కడ ఉన్న ప్రజల సాయంతో గుర్తించిన నగర పోలీసులు, సదరు బాలుడిని పాపా హెూం నందు భధ్రముగా ఉంచి, అతని తల్లి దండ్రుల కు సమాచారం అందించి, బాలుడు తండ్రికి అప్పగించడం జరిగినది. తప్పిపోయిన కుమారుడిని తిరిగి భధ్రముగా అప్పగించిన విశాఖ నగర పోలీసులకు బాలుడి తండ్రి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజే శారు. నగర పోలీస్ కమిషనర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., బాలుడిని భధ్రముగా ఉంచి, అతని తండ్రికి అప్పగించిన సిబ్బందిని అభినందించారు.

## చెత్త సేకరణ బుట్టలు ప్రజలకు పంపిణీ చేయాలి

గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు సొలగం గాసిరాం దొర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 05.**మండలంలోని సుజనకోట గ్రామ సచివాలయంలో నిరుపయోగంగా ఉన్న తడి పొడి చెత్త సేకరణ బుట్టలను తక్షణమే పంచాయితీ ప్రజలకు పంపిణీ చేయాలని గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు సొలగం గాసిరాం దొర అన్నారు. మంగళవారం ఆయన సుజనకోట పంచాయితీలోని గ్రామాల్లో పర్యటించారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించగా నిరుపయోగంగా దర్శనమిస్తున్న తడి పొడి చెత్త బుట్టలను ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెత్త సేకరణ బుట్టలు ప్రభుత్వం గ్రామ సచివాలయాలకు పంపిణీ చేసి నెలలు గడుస్తున్న నేటికీ గ్రామాల్లో ప్రజలకు అందించకపోవడం సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యమే అన్నారు. దీనిపై మండల ఎంపీడీవో దృష్టి సారించాలని, మూలన పడి ఉన్న చెత్త బుట్టలను ప్రజలకు అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేటి నుండి జల ఉత్సవం

● జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబరు5:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 6 వ జల ఉత్సవం ను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ,డి.ఆర్.డి.ఎ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాలలో జల ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. నీటి వనరుల సంరక్షించడంలో స్థానిక సంఘాల భాగస్వామ్యం కీలకమైనదన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో నీటి భద్రత,పరిరక్షణ, నైపుణాభివృద్ధితో యాజమాన్య భావాన్ని పెంపొందించి నీటి శాశ్వత సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.మొదటి రోజు నుండి చివరి రోజు వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనాలని చెప్పారు.జల సంరక్షణ,నీటి లభ్యత,తాగునీటి పథకాలు శుభ్రం చేయడం, క్లోరినేషన్ పనులు నిర్వహించాలని చెప్పారు. సచివాలయం సిబ్బంది, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి జల ఉత్సవం ను నిర్వహించాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు జల ఉత్సవంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్,జిల్లా పంచాయితీ అధికారి బి. లవరాజు, డి.ఆర్.డి.ఏ.పి.డి. వి.మురళి, డ్వమా పి.డి. యం శివయ్య,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. జమాల్ భాషా, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజుతో..







ప్రసాద్ స్కీమ్ పనుల విషయమై ఈవో సమావేశం

**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 5 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో మంగళవారం సాయంకాలం శ్రీ స్వామివారి దేవస్థానం చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామివారి కొండపైన కొండ దిగువన ఆలయంలో ప్రసాద్ స్కీమ్ పనుల విషయమై ఆలయ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరాజు రాంబాబులతో సమావేశమయ్యారు. ప్రసాద్ స్కీం పనులను విషయమై చర్చించారు. త్వరితగతిన పనులు పూర్తి కావాలని, అధికారులకు తెలియజేశారు. కొండదిగువ కొత్త టోల్గేట్ కొండపైన క్యూ కాంప్లెక్స్ వివిధ పనులను పరిశీలించారు. తదుపరి చైర్మన్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో వి త్రినాధరావు నాదస్వర వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము, తదుపరి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్ర పటము మరియు ప్రసాదాలను బహుకరించారు.

## జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు గిడ్డి అప్పలనాయుడు జీకే వీధిలో పర్యటన







● మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సంచాలకులు
● మెనూ పాటించకపోవడంతో అసంతృప్తి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు( మధ్యాహ్న భోజన పథకం ) గిడ్డి అప్పలనాయుడు సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో పలు పాఠశాలలను పరిశీలించారు. ఇందులో భాగంగా పెదవలస గవర్నమెంట్ హై స్కూల్ ను, నేరెళ్ల బంధ ఎంపీపీ పాఠశాలను, లకవరపుపేట, కోడిసింగి పాఠశాలలను పరిశీలించటం జరిగింది. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సరిగ్గా లేదని సక్రమంగా మెనూ అందించటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గూడెం కొత్తవీధి మండల విద్యాశాఖ అధికారి పనితీరు పర్యవేక్షణలో లోపం ఉందని ఇలా అయితే చర్యలు తప్పవని తెలిపారు. కాలం చెల్లిన రాగి పిండిని ఉపయోగించటం ఆయన గుర్తించారు. సమయానికి గుడ్లు సరఫరా జరగటం లేదని సిసిహెచ్లు ఆయనకు వివరించారు. పాఠశాలలు రీఓపెనింగ్ నుండి ఒక్కసారి కూడా చిక్కుళ్ళు సరఫరా జరగాలేదని తెలిపారు. పై విషయాలన్నీ మండల విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని ఉపాధ్యాయులకు వివరించారు. దీనిపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఎంఈఓ కు ఆదేశించారు. మండల పరిధిలో ఎక్కడైనా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం మండల విద్యాశాఖ అధికారి మరియు ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సప్లయర్ సక్రమంగా గుడ్లు, చిక్కుళ్ళు పంపిణీ చేయలేదు కనుక బిల్లులు నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ టిఎంఎఫ్ కోఆర్డినేటర్, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు ఎన్నో..

మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:**పకృతి వ్యవసాయం వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాటిని ఆచరించడం వలన పంటలు చీడపీడల బారిన పడకుండా అధిక దిగుబడి వచ్చే అవకాశం అధికంగా ఉందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు. గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి గ్రామపంచాయతీ మంగళ పాలెం గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ పంచాయితీ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు,మాజీ జడ్పిటిసి మత్స్యరాజు తెలుగుదేశం పార్టీ నాయకుడు రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చింతపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి రైతులకు పంటల పట్ల పలు సూచనలు చేశారు పురుషోత్తం ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు కలిసి సేంద్రియ ఎరువుల తయారీ పురుగుమందులపై పిచికారి చేస్తే పకృతి వ్యవసాయ పద్ధతులు వాటి తయారీ వంటి కార్యక్రమాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఎ మహేశ్వరి గూడెం కొత్తవీధి ఎంఏఓ సిబ్బంది పాల్గొన్నారు.

## గుల్లలపాలెం వన్ సెంట్ పట్టాల ఇల్లులను..



సందర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబర్ 5 :** పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం గుల్లలపాలెం వద్ద పశ్చిమ నియోజకవర్గంలో జీ.వీ.ఎం.సీ జోన్ -8 పరిధిలో గల లబ్ధిదారులకు కేటాయించిన వన్ సెంట్ పట్టాల ఇల్లులను విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు సందర్శించారు. ఆయనతోపాటు 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 89 వ వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటింగ్ పై విస్తృత ప్రచారం చేస్తున్న జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 5:** ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ పై జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కిర్లంపూడి, గోకవరం, జగ్గంపేట, గండేపల్లి మండలాల గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడుతున్నారు. అలాగే సచివాలయ ఉద్యోగులను కలిసి వారి మద్దతు కోరుతున్నారు. కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనల మేరకు తుమ్మలపల్లి రమేష్ అహర్నిశలు కష్టపడుతున్నారు. డిగ్రీ చదివి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి అవగాహన కల్పించి వారితో ఓట్లు నమోదు చేయిస్తున్నారు. ఎక్కడికక్కడే అధినాయకత్వం సూచనలతో ముందుకెళ్తూ కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషిచేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం జగ్గంపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కాలేజీలను సందర్శించి ఉపాధ్యాయులు, అధ్యాపకుల మద్దతు కోరారు. అలాగే జగ్గంపేట మండల సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలిపిరెడ్డి గోపి, కార్యదర్శి పిల్లా మణికంఠ, కోఆర్డి నేటర్ కరీం, సభ్యులు తోట రామకృష్ణ, ఎం.పవన్, వీర్రాజు ను కలిసి ఎమ్మెల్సీ ఓటింగ్ పై మాట్లాడారు. అదేవిధంగా గండేపల్లి మండలంలో మల్లేపల్లి, సూరంపాలెం గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి అక్కడ ఉపాధ్యాయులతో మాట్లాడి మద్దతు కోరి ఫారం 18 పత్రాలు అందజేశారు. బుధవారంతో ఓటు నమోదుకు చివరి రోజు అని తప్పనిసరిగా అర్హులంతా ఓట్లు నమోదు చేసుకోవాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరంపాలెం బాలు, రామకుర్తి నరసింహం, పితాని వీరబాబు, కుంచే కోటి, మరిసే రామకృష్ణ, ఉలిసి అయిరాజు, మొగిలి గంగాధర్, మాదారపు వీరబాబు, సూరపురెడ్డి నరేష్, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వసంతాల పండుగ నిర్వహించండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 5:** సిపిఐ శత వసంతాల పండుగను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీతారాం ప్రసాద్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 26 నుండి వచ్చే సంవత్సరం డిసెంబర్ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉప్పాకపాడు గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం 1925 డిసెంబర్ 26న ఏర్పాటైన భారత కమ్యూనిటీ పార్టీ నాటినుండి నేటి వరకు ఎన్నో ఘనమైన చారిత్రకమైన పోరాటం నిర్వ పించిందని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం రావడంలో కమ్యూనిస్టు పార్టీది ఘనమైన చరిత్ర అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ దళిత బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రజల్లోకి కమ్యూనిస్టు పార్టీ చొచ్చుకుపోయిందని అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయటంలో ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊల్లింకల జయకృష్ణ, తూము సత్యనారాయణ ,దీపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

# బూసిపుట్టు, బాబుసాల పంచాయతీలలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీనివాసబాబు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 05.** మండలంలో గల బూసిపుట్టు, బాబుసాల, కుమడ పంచాయితీలలో సరియాపల్లి, బాబుసాల, గుండ్రమెట్ట గ్రామాలలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు, పురుగు మందులు వాడుట వలన కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రకృతి వ్యవసాయ విధానాల ఆవశ్యకత, పశు సంపద అభివృద్ధి లో పోషణ, టీకాల ఆవశ్యకత, నట్టల నివారణ, పశువుల బీమా పాలసీ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. కాఫీ రైతులకు కాఫీ మిరియాల సాగుపై అవగాహన కల్పించమన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడిని, ఆదాయాన్ని పొందే మార్గాలను రైతులకు సూచించమన్నారు. ఈ కార్యక్రమంలో బబుసాల ఎంపిటిసి మినుముల పార్వతి, పశు వైద్యాధికారి ఏ సౌజన్య, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ కుమార్, గ్రామ ప్రకృతి వ్యవసాయ సహాయకులు కే గాసిరం, కాఫీ లైజన్ వర్కర్ శ్రీనివాసరెడ్డి, గ్రామ పశు వైద్య సహాయకులు కిముడు రఘురాం, శివకుమార్, కిల్లో నాగేశ్వర రావు, మహిళా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను పరిష్కరించాలని 104 సిబ్బంది ఆందోళన



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 5:** తమ న్యాయమై డిమాండ్లను పరిష్కరించాలని ఏలేశ్వరం 104 సిబ్బంది జె. అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎస్ శ్రీలక్ష్మికి వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈవో) పి స్వర్ణ తేజ మాట్లాడుతూ తమకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లకు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని, డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు డి.ఇ.ఓ పి స్వర్ణతేజ,డ్రైవర్ పి గోవిందరావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నాగుల చవితి పూజలు



**వై రామవరం,పెన్ పవర్, నంబరు 5 :** ఏజెన్సీలో మంగళవారం ఉదయం నాగుల చవితి పూజలను ఘనంగా నిర్వహించారు.

మంగళవారం ఉదయం నుండి భక్తులు పుట్టల వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమ పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. చలిమిడి, వడపప్పు, చిమిలి, బుర్రగుంజు, కోడిగుడ్డు పుట్ట కలుగులలో వేసి నాగన్న ఏ విధమైన ఆపదలు కలగకుండా ఉండాలని కోరుకున్నారు. దీపావళికి మిగిలిన టపాసులు కాల్చి ఘనంగా నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

తెలుగువారి ఆచారాల పండగలలో నాగల చవితి ఒకటి ముఖ్యమైనది



**రాజవొమ్మంగి పెన్ పవర్ నవంబర్ 5:**. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలోని నాగుల చవితి పండుగ వాడవాడలకోరుకు పల్లెల్లో ఘనంగా జరుపుకున్నారు. కార్తీక మాసం ప్రారంభం మంగళవారం రావడంతో తెల్లవారుజామునే తెలుగువారు తల స్నాలను ఆచరించి సంప్రదాయమైన దుస్తులతో పచ్చని పైరు పొలాల్లో ఉండే పాములు పుట్టకి వెళ్లి పసుపు కుంకు దీపారాధనతో పూజలు చేస్తారు. నాగదేవతకు ముఖ్యమైన పలహారం నువ్వులు బెల్లంతో చేసిన చిమ్మిలి, తాడి బుర్ర గుంజు, తేగ , కోడిగుడ్డు, చలివిడి వడపప్పుతో నాగ దేవతకు నైవేద్యం సమర్పించి నాగదేవతను, ఆర్థికం, ఆరోగ్యం కుటుంబ సుఖం కోసం ప్రార్థనలు చేస్తారు. పుట్ట వద్ద చిన్నారులు పెద్దలు బాణాసంచా వెలిగించి సందడి చేస్తారు. తాటి టెంక నుండి వచ్చిన గుంజు తెగ, నాగదేవతకు సమర్పించకుండా ఎవరు స్వీకరించారు. నాగదేవతల సమర్పించిన తర్వాతే వీటిని తినడం ప్రారంభిస్తారు. నాగుల చవితి పండుగ ప్రకృతి జంతువుల పట్ల మన గౌరవాన్ని ప్రదర్శించే పండుగ ఇది తెలుగువారి సంప్రదాయంలో ఒక ముఖ్యమైన రోజు కుటుంబ సభ్యులు ఒక చోట చేరి మనస్ఫూర్తిగా పూజ చేసి నిత్య జీవితంలో శాంతిని కోరుకుంటారు.

# ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యువేషన్ లో అధైర్య పడవద్దు

- నిర్వాసితులకు భరోసా ఇచ్చిన కలెక్టర్ దినేష్ కుమార్



**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 5.**పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించటం లేదని, పోలవరం ప్యాకేజీ,ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యువేషన్ విషయంలో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారని,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు సమస్యల వినతి పత్రాన్ని మచ్చ వినయ్ ప్రసాద్,బెల్లంకొండ లోకేష్,కేసుపాక రవికుమార్ అందించారు.కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నిర్వాసితుల త్యాగం మరువలేనిదని ఎవరు ఆందోళన చెందవద్దని, అపోహలు పడవద్దని అన్నారు.ఎవరికైనా ఇంటి వ్యాల్యువేషన్ తక్కువ పడినట్లైతే గ్రామసభ నిర్వహించినప్పుడు మీ యొక్క సందేహాలను దరఖాస్తు రూపంలో స్థానిక అధికారులకు అందించాలని, మీ దరఖాస్తులను పరిశీలించి, అభ్యంతరాలు ఉన్న వారికి తగిన న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.వ్యాల్యువేషన్ లోఎటువంటి సందేహాలు ఉన్నా చింతూరు ఐటీడీఏ ను సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు...



**అనపర్తి,పెన్ పవర్,నవంబర్ 5 :**నాగుల చవితి పర్వదినం సందర్భంగా మంగళవారనాడు మండలంలోని అన్ని గ్రామాలలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలు కావడంతో గ్రామ శివారులలో ఉన్న పాము పుట్టల వైపు భక్తులు బాట పట్టారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పుట్టలో పాలు పోసేందుకు భక్తి ప్రపత్తులతో కోడిగుడ్లు, పాలు పూజా సామాగ్రితో తరలి వెళ్లారు. అనపర్తి మండలం రామవరం గ్రామ శివారులో బాపాయి చెరువు వద్ద కొలువైయున్న నాగదేవత పుట్ట వద్ద అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం రామకృష్ణారెడ్డి దంపతులు బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల వేద ఆశీర్వచనాన్ని అందుకున్నారు. ఆయన వెంట ఎన్డిఏ నాయకులు పాల్గొన్నారు..

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు.



**కె గంగవరం, పెన్ పవర్, నవంబర్ 5:**కె గంగవరం మండలం లో అన్ని గ్రామాల్లోని భక్తులు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తులు తెల్లవారుజామునే లేచి తలస్నానం చేసి పాము పుట్ట దగ్గరికి వెళ్లి పుట్టలో పాలు, కోడిగుడ్లు, వేసి నాగేంద్రుని భక్తితో కొలిచారు. అదేవిధంగా పాతకోటలో వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న పుట్టలో పాలు, గుడ్లు వేసి భక్తులు భక్తిశ్రద్ధలతో నాగేంద్ర స్వామిని ఆరాధించరు పిల్లలు పుట్ట దగ్గర టపాసులు, చిచ్చుబుడ్లు వెలిగించారు

# జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 5:** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ మంగళవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి పెద్దాపురం జనసేన నాయకులు పసుపులేటి ఫణీంద్రబాబు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పసుపులేటి ఫణింద్రబాబు, సూరంపాలెం బాలు, మరిసే రామక్రిష్ణ, ఉలిసి అయి రాజు, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, కుంచే కోటి, గంగాధర, మొగిలి గంగాధర్, రాజనాల శ్రీను, గోపి స్వామి, ఓంకార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజశేఖరం గెలుపే మన లక్ష్యం.బుచ్చిబాబు





**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 5:**యం.ఎల్.ఏ బుచ్చిబాబు ఆదేశాల మేరకు 15 వేల గ్రాడ్యుయేట్ ఓటర్లను చేర్పించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ నగరం లోని సచివాలయాల దగ్గరకు వెళ్లి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయించాలని కోరారు . ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో నగర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దొమ్మేటి రమణకుమార్ ,బిసి సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, కాశి లాజర్, బూరుగు కళ్యాణ్, నీతిపూడి వంశి ,పెయ్యల రత్నంరాజు, బడుగు సాయి, యలమంచిలి రాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 104 సిబ్బందికి వేతనాలు చెల్లించాలి.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 05:**మూడు నెలలుగా జీతాలు లేక ఆకలితో అల్లాడుతున్నామని ఆలమూరు మండలంలోని 104 వాహనాల సిబ్బంది ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 104 సిబ్బంది నిర్వహిస్తున్న నిరసనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చొప్పెల్ల పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ డి. సువర్చలాదేవికి మండలంలోని 104 సిబ్బంది వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ సెవెన్ ప్రకారం యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. గతంలో మాదిరిగా పీహెచ్సీ ద్వారా ఈ సేవలను కొనసాగించాలన్నారు. అలాగే మూడు సంవత్సరాల నుండి అందించని ఇంక్రిమెంట్లు ఏరియాస్ రూపంలో చెల్లించాలన్నారు. సీనియర్ డైవర్స్ ని ఇతర వైద్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించాలన్నారు. స్లాబ్ సిస్టం అమలు చేస్తూ ప్రతి వాహనంకు ఫిట్నెస్, ఇన్సూరెన్సు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ వి రోజా, పైలెట్ ఎల్ రవికుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 5 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో నాగులచవితి పర్వదినాన్ని మంగళవారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వేకువజామునే నిద్రలేచి తల స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పొలాల వద్దకు చేరుకొన్నారు. పొలాల వద్ద ఉన్న పుట్టలను శుభ్రపరిచి పసుపు జల్లి వరిపిండితో రంగవల్లులు వేసి పువ్వులతో సుందరంగా అలంకరించారు. పుట్ట చుట్టూ పసుపురాసిన నూలు దారాలు చుట్టి, ప్రమిదలు వెలిగించి, పుట్టపై పసుపు కుంకుమ చల్లారు. నాగదేవతను కీర్తిస్తూ పాటలు పాడి అగరువత్తులతో ధూపం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట కలుగులలో చిమ్మిలి, చలిమిడి, బుర్రగుంజు, ఆవుపాలు, తేగలు, గుడ్లు, ఆవుపాలను నైవేద్యాలుగా నాగదేవతకు సమర్పించారు. వ్యవసాయ ఉత్పత్తులు విరివిగా పండాలని, పండిన పంటలను ఎలుకల బారినుంచి రక్షించాలని, అలాగే పొలాలలో సంచరించినపుడు తమను కాపాడాలని నాగదేవతను వేడుకొంటూ పూజలు నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి ప్రసాదాలు స్వీకరించారు.

## మహిళా రక్షక్ వాహన సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 5 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నందు,మహిళా రక్షక్ వాహన సేవలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ మహిళా రక్షక్ వాహనాలు అన్ని పోలీస్ స్టేషన్లోనూ ఉంటాయని, ఈ వాహనాలతో మహిళ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ ప్రతి రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూల్, కాలేజ్, హాస్టల్స్,పార్కులు దేవాలయాలు, పాఠశాలలు ప్రారంభించే సమయంలోను పాఠశాలలు వదిలిన తర్వాత స్కూల్ పిల్లలు మహిళలు ఇంటికి వెళ్లే సమయంలో రక్షణగా ఉంటారని తెలియజేశారు.మహిళలకు, విద్యార్థిని,విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావాల్సిన 112,100 లేదా కాకినాడ జిల్లా ఎస్పీ వాట్సప్ హెల్ప్ లైన్ నెంబర్ 9494933233 కు ఫోన్ చేసి మహిళా రక్షక్ సహకారం, సేవలు పొందవచ్చునని,ఈ మహిళా రక్షక్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని,ఏ సమయంలో అయినా,జిల్లాలోని ఏ ప్రాంతం నుండి అయినా పై నెంబర్లకు ఫోన్ చేసి సహకారం పొందవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ మహిళా రక్షక్ టీమ్స్ అన్ని స్కూల్స్ పాఠశాలలు కాలేజీలు హాస్టల్స్ నందు ప్రతిరోజు పర్యటిస్తూ మహిళలకు, విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్ ,ర్యాగింగ్ ఫోక్సో చట్టాలు, మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం కూడా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎంజె వి భాస్కరరావు అదనపు ఎస్పీ (ఏ ఆర్) ,ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఆర్. రామచంద్రరావు, డిఎస్పి చంద్రశేఖర్,ఆర్ ఐ,వెంకట్రావు, కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు,మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు,మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో వాహనం దగ్ధం





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 05:**ఓఎన్జిసి వాహనం దగ్ధమైన ఘటనపై ఆలమూరు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద ఉన్న ఓఎన్జిసి రిగ్గులో పనిచేసే సిబ్బందికి సంబంధించిన ఏపీ 39 యుయు 6043 నెంబరు గల మహేంద్ర బొలెరో వాహనం ఆలమూరు నుండి కొత్తూరు సెంటర్ వైపుగా ప్రయాణిస్తుంది. ఈ వాహనంలో డ్రైవర్ తో పాటుగా విధులు నిర్వహిస్తున్న మరో ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ఆలమూరు యూనియన్ బ్యాంకు సమీపానికి వచ్చేసరికి వాహనం ఇంజన్ లో సాంకేతిక లోపంతో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన సిబ్బంది వాహనం నుండి బయటకు దిగేసారు. వాహనం పూర్తిగా దగ్ధమైంది.వాహనంలో ఓఎన్జిసి పనిముట్లతో పాటుగా ఖరీదైన ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు ఉన్నాయన్నారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సీఐ విద్యాసాగర్ తో పాటు ఎస్సై అశోక్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి ట్రాఫిక్ ను నియంత్రించారు. భారీ నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జై హనుమంతరావు, ఎల్ఎఫ్ ఎం వెంకటేశ్వర్లు, డిఓపి డి సుబ్రహ్మణ్యం,ఫైర్ మ్యాన్ ఏ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరావు,రవి,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 8 గ్రామాలు విలీనంతో ఎన్నికలు నిర్వహించాలి



● మంత్రి నారాయణకు సిపిఎం వినతి పత్రం

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 5** :14 సంవత్సరాలుగా ఎన్నికలు , పాలక వర్గాలు లేని తూరంగి, ఇంద్రపాలెం,చీడిగ,వలసపాకల, వాకలపూడి,రమణయ్యపేట,ఎస్. అచ్యుతాపురం,టీచర్స్ కాలనీలను కాకినాడ కార్పొరేషన్లో వెంటనే విలీనం చేసి కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన పురపాలక శాఖా మంత్రి పి. నారాయణను సిపిఎం ప్రతినిధి వర్గం చింత పల్లి అజయ్ కుమార్, తటవర్తి సుబ్బారావు, జయప్రకాష్ నారాయణ్ అసోషియేషన్ అద్యక్షులు జోగా అప్పారావులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లడుతూ ఏ మాత్రం కాలయాపన చేయకుండా " ప్రభుత్వం వెంటనే విలీన గ్రామాల సమస్య పై ఒక ప్రకటన చేయాలని " వారు డిమాండ్ చేశారు. ఈ గ్రామాలకు ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో సమస్యలు రోజూ విలయ తాండవం చేస్తున్నాయనీ తెలియజేశారు. కాకినాడ కార్పోరేషన్ కు 26 నెలలు గడుస్తున్నా కూడా ఎన్నికలు జరపలేదన్నారు. గతంలో 2016 సంవత్సరం టీడీపీ ప్రభుత్వం హయంలోనే విలీనం చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని అజయ్ మంత్రికి గుర్తుచేసారు. అదేవిధంగా ది : 24-10-2024 న కాకినాడ జిల్లాకలెక్టర్ గారు విలీనంపై ప్రిన్సిపాల్ సెక్రటరీకి నివేదిక ఇచ్చి నెలరోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి అధికారికంగా ఏప్రకటనా రాకపోవడం ప్రజల్ని తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు.ప్రభుత్వ ప్రకటన ఇవ్వడం ,కార్పోరేషన్ లో విలీనంతో ఈ గ్రామాల్లో ప్రభుత్వం తక్షణం ఏన్నికలు నిర్వహించి ప్రజాపాలనను తీసుకు వచ్చే చర్యలు చేపట్టాలన్నారు.తద్వారా ఆర్థిక సంఘం నిధులు రావటానికి బాటలు వేయాలన్నారు.

## నూతన కౌలు రైతు చట్టంతో అధిక ప్రయోజనాలు

మండల వ్యవసాయ అధికారి కొమ్మోజు సంజయ్ కుమార్



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 5 :** నూతన కౌలు రైతు చట్టంతో కౌలు రైతులు అధిక ప్రయోజనాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని దివిలి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1956, 2019 నాటి కౌలు చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో ఈ సంవత్సరం నూతన కొత్త కౌలు రైతు చట్టం రానున్నట్లు తెలిపారు. ఈ నూతన చట్టంతో సొంత రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులను రైతు సేవా కేంద్రాల ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్లో వివిధ రకాల పురుగు మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు ఆ మందులను పంటలకు వినియోగించాలని అన్నారు. అలాగే డ్రోన్ టెక్నాలజీ, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కె. వెంకట శ్రీనివాసరావు (కోటి), గ్రామ వ్యవసాయ సహాయకులు దూళ్ళ పార్వతి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ కనబరచాలి



● అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 5** :పారిశుధ్య నిర్వహణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ సూచించారు.పారిశుద్ధ్య పనుల తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన 1, 13, 14 సర్కిళ్లలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరణ ఏ విధంగా చేపడుతున్నదీ ఆరా తీశారు.తడి పొడి చెత్తను వేరువేరుగా తీయాలని సూచించారు.ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు మాణిక్యాలరావు, వర్మ ప్రసాద్, నాయుడు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 05:** మండలంలోని చెముడులంక గ్రామంలో నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్సీపీకి చెందిన సుమారు 200 మంది మంగళవారం కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్కల్యాణ్ నాయకత్వం పటిమా,పార్టీ సిద్ధాంతాలు నచ్చడంతో వైసీపీకి చెందిన పలువురు జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. జగన్మోహనరెడ్డి చేసిన కుట్రలు, కుతంత్రాలను జనసైనికులు తిప్పి కొడతారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సూరపురెడ్డి సత్య ,జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ,సలాది జయప్రకాష్ ,కొత్తపల్లి నగేష్ ,ఎంపీటీసీ సభ్యులు పడాల అమ్మిరాజు,బావిశెట్టి తాతాజి, నాగిరెడ్డి మహేష్ ,చింతలపూడి శ్రీనివాసు,తమ్మన ఏసు,నాగిరెడ్డి శ్రీను,గారపాటి శ్రీనివాసు,జన సైనికులు, కార్యకర్తలు,వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుషికొండ భవనాలపై ప్రజల సలహాలు



**విశాఖపట్టణం, నవంబర్ 5, పెన్ పవర్:** విశాఖ పర్యటనలో రుషికొండ కట్టడాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు..విలాసాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకున్నారని మండిపడ్డారు. రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదన్న ముఖ్యమంత్రి?వందల కోట్ల ప్రజాధనంతో వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ మేరకు సలహాలు-సూచనలను ఇవ్వాలంటూ ప్రజలకు సూచించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై ఏడు బ్లాక్‌ల్లో భవనాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం ఓటమి పాలవడంతో..ఈ భారీ భవనాలు చర్చనీయాంశమయ్యాయి. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుండడంతో.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం.మరోవైపు రుషికొండ భవనాలను ఏపీ రాష్ట్ర మ్యూజియంగా మార్చాలంటోంది..బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటక్షన్ కమిటీ. ఉత్తరాంధ్రలో లభించిన బౌద్ధ అవశేషాలను భవనాల్లో ప్రదర్శనకు ఉంచాలని చెబుతోంది. జాతీయ-అంతర్జాతీయ సెమినార్ల కోసం పరిశోధకులకు కావలసిన సాంకేతిక సౌకర్యాలు కల్పించేలా భవవాలను వాడుకోవాలని ప్రభుత్వానికి ఆ సంస్థ సూచిస్తోంది.గతంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం కోసం రుషికొండలో భవనాలను నిర్మించినట్టు ప్రచారం జరిగింది. అయితే జగన్ ప్రభుత్వం ఓటమిపాలవడంతో.. ఇప్పుడు వాటిని కూటమి సర్కార్ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు రుషికొండలో భవనాలను చూసి ఆశ్చర్యపోతున్న చంద్రబాబు.. అమరావతిలో అలాంటి భవనాలు ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నిస్తోంది..వైసీపీ. రుషికొండలో నిర్మించిన అద్భుతమైన కట్టడాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ మండిపడుతోంది.నిర్వహణపరంగా చూస్తే రుషికొండ భవనాలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఏం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై ప్రభుత్వం ప్రస్తుతం దృష్టిపెట్టింది. మరోవైపు భవనంపై వివిధ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. మరి దీనిపై కూటమి సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి

**6 నెలల నుంచి నిరుపయోగం**

ఈ ప్యాలెస్‌ల కంటే ముందు.. ఈ రిషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేది. ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం తెచ్చిపెడుతున్న రిసార్ట్స్‌ని కూల్చేసి.. కొండను తొలిచి.. 22 ఎకరాలను చదును చేసి.. ఈ భారీ నిర్మాణాలను చేపట్టారు. ఈ ప్యాలెస్ కోసం టూరిజం శాఖకు చెందిన కాటేజీలను కూల్చడమే కాదు.. దీనికి పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని వాదనలు ఉన్నాయి. నాలుగున్నర ఎకరాల్లో భారీ భవనాలు నిర్మించారు. ఐదు ఎకరాల్లో వందలాది మొక్కలతో.. ల్యాండ్ స్కేపింగ్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారు. ఈ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో.. సెవెన్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, కాటేజీలు నిర్మిస్తున్నామని మభ్య పెట్టారు. కానీ.. ఐదు బ్లాకుల్లో బెడ్ రూంలు, డైనింగ్, లివింగ్ రూమ్స్, మీటింగ్ హాల్స్ నిర్మించారు. రాజభవనంలా.. విశాలంగా, విలాసవంతంగా ఈ ప్యాలెస్‌లను తీర్చిదిద్దారు. మాయాబజార్ సినిమాలోని మయసభను తలపిచేలా పెద్దపెద్ద గదులు, హాల్స్, ఫర్నీచర్‌తో నింపేశారు. పైగా.. ప్రతి నెలా లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం ఖర్చవుతుండటం.. అదనపు భారంగా మారింది. ఇప్పటివరకు ఒక్క విద్యుత్ శాఖకే.. 85 లక్షల కరెంటు బిల్లులు చెల్లించారట. దీనికితోడు.. గార్డెన్ మెయింటెనెన్స్, ఈ ప్యాలెస్‌కు సెక్యూరిటీ, రోజూ పనిచేసే సిబ్బందికి జీతాలు.. ఇలా నెలకు లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కోసం 400కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ రుషికొండ కోసం 420 కోట్లు పెట్టారన్నారు. ప్రజా కోర్టులో రుషికొండలో జరిగిన నేరంపై చర్చ జరగాలన్నారు. ఇక్కడ విలాసవంతమైన భవనాలు చూసి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. పర్యాటక శాఖకు కూడా రుషికొండ కాస్ట్లీ ఎఫైర్ అయ్యిందన్నారు. రుషికొండ కోసం ప్రజాస్వామ్యం భారీ మూల్యం చెల్లించిందన్నారు. రుషికొండ చర్చ అవసరం లేదు శిక్ష మిగిలిందన్నారు.ఈ వ్యవహారంలోనే సర్వత్రా విమర్శలు రావడంతో పర్యాటక భవనాలని తొలుత ప్రచారం చేసిన వైసీపీ నేతలు తర్వాత పరిపాలన భవనాలని ప్లేట్ మార్చేశారు. కానీ ఇప్పటికీ కూడా వైసీపీ నేతలు ఈ భవనాల వ్యవహారంలో మాట్లాడుతున్న వ్యాఖ్యలు ప్రజలను సైతం అయోమయనికి గురి చేస్తున్నాయి. రుషికొండలో జగన్మోహన్ రెడ్డి నిర్మించిన భవనాలు చూసి చంద్రబాబు ఆశ్చర్య పోతున్నారని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి భవనాలు అమరావతిలో తామెందుకు కట్టలేకపోయామో అని చంద్రబాబు ఆలోచించాలని అన్నారు అంబటి.రిషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి నేతలు.. ప్రజాధనాన్ని వృధా చేశారని.. ఆ భావనలను సొంత అవసరాల కోసం మాజీ సీఎం నిర్మించారని చెబుతున్నారు. మరోవైపు వైసీపీ నేతలు మాత్రం రుషికొండలో ఉన్నవి ప్రభుత్వ భవనాలే. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నానికి గత ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం దృష్టిలో ఉంచుకుని ఈ భవనాలను నిర్మించారని చెబుతున్నారు. వాటిని ఎలా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం ఇష్టమంటున్నారు. ఇరు వర్గాల వైఖరి ఎలా ఉన్నప్పటికీ భారీ మొత్తంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉండడం పట్ల ప్రజలు సైతం పెదవి విరుస్తున్నారు.

# ఏపీలో కరెంట్ షాక్ తప్పదా...

**గుంటూరు, నవంబర్ 5, పెన్ పవర్:** ఏపీ ప్రజలపై విద్యుత్ భారం పడనుంది. విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు డిస్కమ్ లు ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపాయి. ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ బహిర్గతం చేసింది. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 19లోపు అభ్యంతరాలు తెలపాలని కోరింది.ఏపీ ప్రజలకు కూటమి సర్కార్ కరెంట్ ఛార్జీల షాక్ ఇవ్వనుంది. విద్యుత్ ఛార్జీల పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సమాచారం. అధికార పార్టీలు గత ప్రభుత్వం వైఫల్యం వల్ల విద్యుత్ ఛార్జీలు పెంచాల్సి వస్తుందని అంటున్నాయి. ప్రతిపక్ష వైసీపీ మాత్రం కూటమి ప్రభుత్వం బాదుడు మొదలుపెట్టిందని ఆరోపిస్తుంది.ప్రజలకు విద్యుత్ భారం పడనుంది. రాష్ట్రంలో ట్రూ అప్ ఛార్జీలు పెంచనున్నట్లు తెలుస్తోంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఏపీఈఆర్సీకి పంపినట్లు సమాచారం. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఛార్జీల పెంపు ప్రతిపాదనలు డిస్కమ్ లు ఈఆర్సీకి పంపాయి. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీలోపు లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఏపీఈఆర్సీ కోరింది. అయితే 2022-23 సంవత్సరానికి ఇంధన సర్దుబాటు పేరుతో రూ. 6200 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. బాదుడే బాదుడు అంటూ గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శలు

చేస్తున్నాయి. విద్యుత్ ఛార్జీల పెంపుపై వామపక్షాలు, విద్యుత్ వినియోగాదారుల సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.అధిక ధరలతో ఒక వైపు, ఆదాయాలు తరిగిపోయి మరో వైపు సతమతమవున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 11 వేల కోట్ల రూపాయలు, గతంలో రూ.6 వేల కోట్లు మొత్తం రూ.17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారం వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం ఓ ప్రకటన తెలిపింది. ప్రభుత్వం వెంటనే ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. 2023-24 సంవత్సరానికి ఈఖఖఅం ఛార్జీల పేరిట ట్రూ అప్ ఛార్జీలు పెంపు ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్ లు) సోమవారం నోటిఫికేషన్లు ఇచ్చాయి. ఇటీవల వేసిన రూ. 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాక ముందే అంతకు రెట్టింపు భారాన్ని ప్రజలపై మోపడం దారుణమని సీపీఎం మండిపడింది. మొత్తం కలిపి 17 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం సరికాదదంది. తాజా ప్రతిపాదనలో యూనిట్ విద్యుత్ కు గరిష్టంగా రెండున్నర రూపాయలు వడ్డిస్తున్నారని ఆరోపించింది."నిరుపేద గృహస్తులు యూనిట్ కి చెల్లించే 1.90 పైసలకు ఇది 130 శాతం అధికం. డిస్కముల ప్రకటనలో మొత్తం ఎంత భారం వేశారో, అది ఎందుకు అవసరం అయ్యిందో కనీసం ఒక్క వాక్యం కూడా ఇవ్వకపోవడం ప్రజలను మోసగించడమే. ఉన్న ప్రభుత్వ జెన్కో ప్లాంట్ల నుంచి కరెంటు తీసుకోకుండా అధిక ధరలకు ఓపెన్ మార్కెట్ లో కొనుగోలు చేయడం ఇందుకు ముఖ్య కారణం. ప్రైవేట్ కంపెనీలకు అడ్డగోలుగా చెల్లింపులు చేయడం మరోకారణం. ప్రభుత్వాల తప్పుడు విధానాలు, అవినీతి, అక్రమాలకు ప్రజలను బలి చేయడం తగదు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు భారాలు మోయాలనడం అసంబద్ధం. మోసపూరితమైన ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని, మొత్తం 17 వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం"-సీపీఎం రాష్ట్ర కమిటీ

# కర్నూలు జిల్లాపై జగన్ దృష్టి



**కర్నూలు, నవంబర్ 5, పెన్ పవర్:** ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాలని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మాత్రం ఎన్డీఏ కూటమి 12 స్థానాలలో విజయం సాధిస్తే.. ఫ్యాన్ పార్టీ రెండు స్థానాలకే చతికిలపడింది. వై నాట్ 175 టార్గెట్ తో ఎన్నికల బరిలో నిలిచిన వైసీపీ.. ఊపదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నామంటూ లీడర్లు తెగ చెప్పుకొచ్చారు. కానీ ఊహించని రీతిలో ప్రజల తీర్పుతో కంచుకోటలన్నీ బద్దలు అవ్వడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డారట పార్టీ అధినేత. నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై చెప్తున్న తరుణంలో.. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారట. వైసీపీ లీడర్లు అంతా వలసల బాట పడుతున్న తరుణంలో.. డిఫెన్స్ లో పడ్డారట జగన్. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ఫోకస్ పెట్టారట. అందుకోసమే రీసెంట్ గా ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంచార్జ్ లు పర్యటించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆదేశించారట. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల కమిటీలు నియమించాలని సూచించారట. పార్టీ క్యాడర్లో ఎలాంటి అసంతృప్తి కలగాకుండా.. కాపాడుకోవాలని చెప్పారట జగన్. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై మాజీ సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారట.గతంలో కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బివై రామయ్య బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల అధిష్టానం ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్వీ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సీనియర్ పొలిటీషియన్ గా గుర్తింపు ఉండటంతో.. ఇప్పుడు కర్నూలు జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాలను ఫోకస్ చేయాలని పార్టీ అధిష్టానం సూచించడంతో ఆ పనిలో ఎస్వీ మోహన్ రెడ్డి నిమగ్నమయ్యారట.ఎస్వీ మోహన్ రెడ్డి తండ్రి ఎస్వీ సుబ్బా రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీనియర్ పొలిటిషియన్ గా ఉంటూ మాజీ మంత్రిగా చేశారు. తన తండ్రి జాడలో నడుస్తూ మోహన్ రెడ్డి కూడా తనదైన స్టైల్ లో కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. 2011లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జగన్ కు మద్దతుగా నిలిచారు. 2014 సంవత్సరంలో వైసీపీ కర్నూల్ సిటీ సీటు కేటాయించగా.. టీడీపీ అభ్యర్థి టీజీ వెంకటేష్ పై విజయం సాధించారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో.. 2016లో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే 2019 ఎన్నికలలో కర్నూలు ఎమ్మెల్యేగా టీడీపీ.. మోహన్ రెడ్డికి సీటు కేటాయించకపోవడంతో మళ్లీ వైసీపీ గూటికి చేరుకున్నారు.2019 ఎన్నికల్లో కర్నూలులో మరో బలమైన నేత హాఫిజ్ ఖాన్ కు సీటు కేటాయించడంతో.. ఎస్వీ మోహన్ రెడ్డి ఆయన విజయం కశవం కృషి చేశారు. గతంలో చిన్నపాటి గ్రూప్ తగాదాల వల్ల హఫీజ్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య కొంత డిస్టెన్స్ వచ్చిందట. ఎవరి క్యాడర్ వారిది అన్నది అన్నట్లుగా వ్యవహరించడంతో.. పార్టీ అధిష్ఠానం 2024 ఎన్నికల్లో నూతన అభ్యర్థి ఇంతియాజ్ కి అవకాశం ఇచ్చింది. దాంతో ఎస్వీ వర్గం, హఫీజ్ ఖాన్ వర్గం.. జగన్ ఆదేశాలతో ఇంతియాజ్ కి సపోర్ట్ చేశారని అంటుంటారు. అయితే కర్నూల్ నగరంలో రెండు రూపాయల డాక్టర్గా పేరుగాంచారు ఇస్మాయిల్. ఆయన వారసులైన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ను రంగంలోకి దించినప్పటికి.. ఓటమి పాలవ్వడంతో.. ముగ్గురు నాయకులు ఏం చేయాలో తెలియక షాక్ కి గురయ్యారట.కర్నూలు వైసీపీలో బలమైన పార్టీ కేడర్ ఉన్నప్పటికీ.. టీజీ భరత్ గెలుపొందడంతో ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టారట. అందుకే మళ్లీ అధ్యక్షుడుగా ఎస్వీ మోహన్ రెడ్డికి పగ్గాలు ఇవ్వటంతో పార్టీ నూతన ఉత్సాహంతో పుంజుకుంటుందని భావిస్తుందట. నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని జగన్ సూచించారట. అలానే కూటమి ప్రభుత్వం హామీల అమలు, పాలనా వ్యవహారాలపై ఫోకస్ పెట్టి విమర్శలు గుప్పించేలా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారట. మరోవైపు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రామీణ స్థాయి నుంచి కమిటీలు నియమించి.. పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారట. ఈ వ్యూహాలతో అయినా జగన్ పార్టీ క్యాడర్ ని కాపాడుకోగలుగుతారా ? నేయకులు ఏకతాటి పైకి పని చేయగలుగుతారా ? గత వైఫల్యాలను ఎలా అధిగమిస్తారు ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధినేత జగన్ వ్యూహాలు ఫలిస్తాయో లేదో మరి చూడాలి.

## టీడీపీలో వక్ఫ్ బిల్లు రచ్చ



**కడప, నవంబర్ 5, పెన్ పవర్:** కడప జిల్లాకు చెందిన నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబు అనే టీడీపీ ?నేత ఢిల్లీలో జరిగిన ఓ ముస్లిం సంస్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, సీఎం చంద్రబాబు సైతం దీనికి మద్దతు తెలపడం లేదని నవాబ్ జాన్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురావడానికి అనుమతించబోమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సెక్యులర్ మైండ్ ఉన్న వ్యక్తి అని, ఆయన హిందువులను, ముస్లింలను ఒకే కోణంలో చూస్తారన్నారు. నవాబ్ జాన్ మాటలు నేషనల్ మీడియాలో హైలెట్ అయ్యాయి. టీడీపీ తరపున వకాల్తా పుచ్చుని వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకం అంటూ కీలక ప్రకటన చేసిన నవాబ్ జాన్ ఎవరో చాలా మందికి ముందుగా తెలియలేదు. అసలు తెలుగుదేశం పార్టీలో అలాంటి పేరుతో ఎవరూ ప్రముఖ నేత లేదు. కనీసం ఓ మాదిరి నేత కూడా లేరు. కానీ జాతీయ మీడియాలో ఆయన పేరుతో టీడీపీ విధాన నిర్ణయం అంటూ ప్రచారం కావడంతో ఆయన పేరు హైలెట్ అయింది. అయితే ఈ నవాబ్ జాన్ ను కడపలో అందరూ అమీర్ బాబు అని పిలుస్తారు. టీడీపీ తరపున ఒక్క సారి కడప అసెంబ్లీకి పోటీ చేశారు. ప్రస్తుతానికి టీడీపీ నుంచి ఆయనకు ఎలాంటి పదవి లేదు. నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబుకు తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతానికి ఎలాంటి పదవి లేదు. మైనార్టీ సెల్‌లోనూ ఆయన కీలకంగా లే?రు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఢిల్లీకి వెళ్లి ముస్లిం మత సమావేశంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ విధాన నిర్ణయం గురించి ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. తెలుగుదేశం పార్టీ మాత్రం ఈ అంశంపై.. నవాబ్ జాన్ ప్రకటనపై ఇంకా ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లును టీడీపీ వ్యతిరేకిస్తున్నట్లుగా ఇప్పటి వరకూ ఒక్క సారి కూడా ప్రకటన చేయలేదు. వక్ఫ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టినప్పుడు అందులో ప్రతిపాదించిన నలభై సవరణల విషయంలో కూడా ఎలాంటి అభ్యంతాలు వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లుకు టీడీపీ సానుకూలంగానే ఉందన్న సంకేతాలు వచ్చాయి. అదే సమయంలో మరో మిత్రపక్షం జేడీయూ కూడా మద్దతుగానే ఉంది. అయితే ఆ బిల్లును విపక్ష పార్టీల డిమాండ్‌తో జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ప్రస్తుతం అది జేపీసీ దగ్గర ఉంది. తాము వ్యతరేకిస్తామని టీడీపీ కనీసం ఎలాంటి సంకేతాలు పంపలేదని అనుకోవచ్చు. ఎన్డీఏ 3.0లో టీడీపీ ప్రభుత్వం కీలకంగా ఉంది. ఓ రకంగా నిర్ణయాత్మక పాత్ర పోషిస్తోంది. ఇలాంటి సమాయంలో ఎన్డీఏ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కేంద్రం బలహీనంగా ఉంటుందన్న సంకేతాలు వస్తాయి. అందుకే టీడీపీ ఎప్పుడూ ఎన్డీఏ నిర్ణయాలను వ్యతేరిస్తున్నట్లుగా ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు. మోదీ తీసుకుంటునన నిర్ణయాలను చంద్రబాబు సమర్థిస్తున్నారు. అందుకే అమీర్ బాబు అలియాస్ నవాబ్ జాన్ ప్రకటనకు అంత విలువ లేదని టీడీపీ వర్గాలంటున్నాయి.

## 11వ తేదీ.... 11 గంటలకు.. 11 మంది వస్తారా...




**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలను జనవరి పదకొండో తేదీ నుంచి జరగనున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్ కసరత్తు పూర్తయింది. అయితే ఇప్పుడు ఖరారు చేసిన తేదీ , సమయం మాత్రం యాధృచ్చికంగా ఉన్నా.. అవి వైసీపీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసేలా ఉండటం వైరల్ గా మారింది. వైసీపీకి పదకొండు మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందుకే పదకొండు పేరుతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ ఉంటారు టీడీపీ , జనసన, బీజేపీ పార్టీలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు. తాజాగా ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీలను ఖరారు చేశారు. అన్ని పదొకొండు వచ్చేలా ఖరారు చేశారు. పదకొండో తేదీన.. పదకొండు గంటలకు అసెంబ్లీ ప్రారంబమవుతుంది. వెంటనే బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంటే పదకొండు గంటలకే బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ సమావేశాలను పదకొండు రోజుల పాటు నిర్వహించాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లుగా అధికారవర్గాలు చెబుతున్నాయి. మమాలుగా అయితే బీఏసీ సమావేశంలో ఖరారు చేశారు. సాధారణంగా ప్రధాన ప్రతిపక్షం కూడా లేనందున ప్రభుత్వం చెప్పినట్లుగానే అసెంబ్లీ జరుగుతుంది కాబట్టి.. అనుకుంటే పదకొండు రోజులే జరుగుతుంది. అంతకు మించి నవంబర్‌లో నెలలో జరుగుతున్న సమావేశాలు కావడంతో పదకొండో నెల.. పదకొండో తేదీ.. పదకొండు గంటలు.. పదకొండు రోజులు.. మరి ఆ పదకొండు మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తారా అని ట్రోల్ చేస్తున్నారు. వైసీపీకి ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేల గురించి ఇలా ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలా వద్దా అన్నదానిపై ఇంకా వైసీపీ ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ గతంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైసీపీ నేతలు అసెంబ్లీ వైపు రాలేదు. జగన్ అసెంబ్లీకి వస్తే గతంలో టీడీపీ అధినేత చంద్రబాబును అవమానించినట్లుగా అవమానిస్తారని.. ఎదురుదాడి చేయడానికి సరైన సంఖ్యా బలం లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంటుందని వైసీపీ వర్గాలనుకుంటున్నాయి. అందుకే అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ హాజరయ్యేది కష్టమని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీకి రాక మందే ఇలా పదకొండు పేరుతో ట్రోల్ చేస్తున్నారని.. ఇక సభకు హాజరయితే పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన పని లేదంటున్నారు. అయితే ఈ అంశంపై వైసీపీ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## గాంధీ విగ్రహం ధ్వంసం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చే రోజే ప్రగతి నగర్లోని అంబర్ చెరువు దగ్గర గాంధీ జయంతి రోజు ఆవిష్కరించిన గాంధీ విగ్రహంకు అవమానం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు హడావుడితో ఏర్పాటు చేసిన ఈ విగ్రహంకు ఏర్పాటు రోజు నుండే ఆకతాయిలు అవమానపరుస్తున్నారు. గతంలో మలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. గాంధీ విగ్రహం ముందే మందుబాబులు చిందులు అని, విగ్రహంకు పెయింట్ పోయింది అని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికుల ఆరోపణ. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వాళ్ళను పట్టుకొని వెంటనే అరెస్టు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# దయచేసి కొత్త కెప్టెన్‌ని చూడండి.. నా పేరు నిలబెట్టండి: గవాస్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ సిరీస్ పోయె.. తదుపరి ఆడబోయే టెస్ట్ సిరీస్.. ఆస్ట్రేలియాతో. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. బీసీసీఐ సెలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ అందించిన సేవలు ఇక చాలని.. అతని స్థానంలో కొత్త సారథిని ఎంపిక చేయాలని గవాస్కర్ సూచించారు. మాజీ దిగ్గజం అలా అనడానికి ఓ బలమైన కారణం ఉంది. అదేంటన్నది తెలుసుకుందాం.

**బోర్డర్– గవాస్కర్ ట్రోఫీ**

ఆసీస్ మాజీ క్రికెటర్ అలెన్ బోర్డర్.. భారత మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ పేర్ల మీద ఇరు దేశాల బోర్డులు ఒక టోర్నీని నిర్వహిస్తున్నాయి. ఆ టోర్నీ పేరే.. బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీ. 1996 నుంచి దీనిని నిర్వహిస్తున్నారు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ద్వైపాక్షిక ట్రోఫీలలో ఇదొకటి. ఈ క్రమంలో తన పేరిట నిర్వహించే టోర్నీలోనైనా భారత్ నెగ్గేలా నిర్ణయాలు తీసుకోవాలని గవాస్కర్.. బీసీసీఐకి సూచించారు.

రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాల రీత్యా మొదటి రెండు టెస్టులకుదూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. అతని స్థానంలో వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా జట్టును నడిపించనున్నాడని సమాచారం. ఇదే గవాస్కర్ కు నచ్చడం లేదు. రెండు టెస్టులు పూర్తయ్యాక జట్టులో చేరే ఆటగాడికి కెప్టెన్సీ ఇవ్వాల్సిన అవసరమేంటని మాజీ దిగ్గజం సెలెక్టర్లను ప్రశ్నించారు. మొదటి రెండు టెస్టులకు రోహిత్ అందుబాటులో ఉండకపోతే, అతన్ని ఒక బ్యాటర్‌గా మాత్రమే పరిగణించాలని సెలక్షన్ కమిటీకి సూచించారు. అదే సమయంలో కొత్త కెప్టెన్‌ను ప్రకటించాలని కోరారు.

**బుమ్రాపై ఒత్తిడి..**

"కెప్టెన్ ఓపెనింగ్ టెస్టులో ఆడటం చాలా ముఖ్యం. అతను ఫిట్‌గా లేకుంటే అది వేరే విషయం. వ్యక్తిగత కారణాల వల్ల తప్పుకొని.. వైస్ కెప్టెన్ నడిపించడమంటే.. డిప్యూటీపై ఒత్తిడి ఉంటుంది. రోహిత్ శర్మ మొదటి టెస్ట్‌లో ఆడడని.. అతను రెండో గేమ్‌ను కూడా కోల్పోవచ్చని నేను ఎక్కడో చదివాను. సమస్య వ్యక్తిగతమైనదైతే అతనికి విశ్రాంతి తీసుకోవాలని సెలక్టర్లు చెప్పాలి.."

" ఒక ఆటగాడు వ్యక్తిగత విషయాలను పూర్తి చేసి, జట్టులో చేరితే.. పూర్తి స్థాయి బ్యాటర్‌గా అవకాశం ఇవ్వొచ్చు. అంతేకానీ, జట్టు బాధ్యతలు అప్పగించడం సరైనది కాదు.. మొదటి నుండి ఒక నాయకుడు జట్టుతో కలిసి ఉండటం చాలా ముఖ్యం. స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను 3-0తో కోల్పోయ్యాక జరుగుతున్న టోర్నీ. ఈ సమయంలో కెప్టెన్ సహచరులతో కలిసి ఉండటం చాలా అవసరం.." అని గవాస్కర్ స్పోర్ట్స్ తక్‌లో అన్నారు. నిజానికి ఈ టోర్నీ జరుగుతోంది.. గవాస్కర్ పేరిట. కావున ఇందులోనైనా నెగ్గి తన పేరు నిలబెట్టాలని ఆయన ఈ సూచన చేశారు.

**బోర్డర్– గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్**

నవంబర్ 22 నుంచి బోర్డర్– గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. భారత్– ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్ లు జరగనున్నాయి.

మొదటి టెస్ట్ (నవంబర్ 22 - 26): పెర్త్
రెండో టెస్ట్ (డిసెంబర్ 06 - 10): అడిలైడ్
మూడో టెస్ట్ (డిసెంబర్ 14 - 18): బ్రిస్బేన్
నాలుగో టెస్ట్ (డిసెంబర్ 26 - 31): మెల్బోర్న్
ఐదో టెస్ట్ (జనవరి 03 - 08): సిడ్నీ

# కోహ్లీ కెప్టెన్ అని ఎవరన్నారు.. మీరు అనుకుంటే సరిపోద్దా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు విరాట్ కోహ్లీ కెప్టెన్సీ చేపట్టడం దాదాపుగా ఖాయమైందని కొంతకాలంగా ప్రచారం జరిగింది. విరాట్ కోహ్లీని రూ. 21 కోట్ల రూపాయలకు ఆర్సీబీ రిటైన్ చేసుకోవడం.. అదే సమయంలో ఫాఫ్ డుప్లెసిస్ ను రిలీజ్ చేయడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. కోహ్లీనే స్వయంగా బెంగళూరు కెప్టెన్సీ అడిగినట్టుగా వార్తలు కూడా వచ్చాయి. దీంతో కోహ్లీ ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేశారు. అయితే వారి ఆశలపై ఆర్సీబీ డైరెక్టర్ నీళ్లు చల్లాడు. తాజాగా ఆయన స్పందిస్తూ ఈ వార్తల్లో నిజం లేదని తేల్చేశాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌కు రాయల్ ఛాలెంజర్స్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని తిరిగి నియమించే అవకాశం ఉందన్న పుకార్లను ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్ కొట్టిపారేశాడు. మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌ను రిలీజ్ చేసిన తర్వాత బెంగళూరు కెప్టెన్సీ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఫ్రాంచైజీ స్పష్టం చేసింది. "కోహ్లీ మళ్లీ కెప్టెన్సీని చేపట్టడంపై ఊహాగానాలు వస్తున్నాయి. ఆర్సీబీ కెప్టెన్ కోసం ప్రయత్నాలు జరుపుతుంది. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా తిరిగి రావడంపై మేం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు". అని బోబాట్ జియో సినిమాతో అన్నారు. కోహ్లీ ఆర్సీబీ చరిత్రలో అత్యంత అనుభవజ్ఞుడైన కెప్టెన్. 35 ఏళ్ల విరాట్.. 143 మ్యాచ్‌లలో బెంగళూరు జట్టుకు కెప్టెన్సీ చేశాడు. కోహ్లీ నాయకత్వంలో ఆర్సీబీ 2016 ఐపీఎల్ సీజన్ లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ సీజన్ లో కోహ్లీ కెప్టెన్సీతో పాటు బ్యాటర్ గాను పలు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. నాలుగు సెంచరీలతో పాటు మొత్తం 973 పరుగులు చేసి ఒకే సీజన్ ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఇప్పటికీ కొనసాగుతున్నాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రిటైన్ చేసుకున్న ప్లేయర్ల విషయానికి వస్తే విరాట్ కోహ్లీతో పాటు యంగ్ బ్యాటర్ రజత్ పాటిదార్, బౌలర్ యశ్ దయాల్‌ను ఆర్సీబీ రిటైన్ చేసుకుంది. విరాట్ కోహ్లీకి రూ.21 కోట్లు, రజత్ పాటిదార్‌కు రూ.11 కోట్లు, యశ్ దయాల్‌కు రూ.5 కోట్లు చెల్లించింది. ఈ ముగ్గురి కోసం ఆర్సీబీ తమ పర్స్‌లోని రూ.37 కోట్లు కేటాయించింది. మిగిలిన రూ.83 కోట్లతో ఆర్సీబీ మెగా వేలానికి వెళ్లనుంది. అయితే, ఆర్సీబీ తమ టీమ్ కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్, టీ20ల్లో విధ్వంసర ఆటగాడిగా పేరుగాంచిన ఆస్ట్రేలియా క్రికెటర్ మ్యాక్స్‌వెల్, టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను ఆర్సీబీ వేలానికి వదిలేసింది.

# కోహ్లీ పుట్టినరోజు.. టపాసులు కాల్చి వేడుకలు జరిపిన పోలీసులు







**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పుట్టినరోజు నేడు. 1988 నవంబర్ 5న ప్రేమ్‌నాథ్ కోహ్లీ, సరోజ్ దంపతులకు జన్మించిన విరాట్ మంగళవారం 35 ఏళ్లు పూర్తి చేసుకొని.. 36వ వసంతంలో అడుగుపెట్టాడు. ఈ క్రమంలో అతనికి విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

ఈ క్రమంలో భోపాల్ పోలీసులు ఘనంగా కోహ్లీ పుట్టినరోజు వేడుకలు జరిపారు. బాణసంచాకాలుస్తూ కోహ్లీ చిత్రంతో అలంకరించబడిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి సమయంలో సదరు పోలీస్ అధికారి సైతం భారత క్రికెటర్ జెర్సీ ధరించి ఉండటం గమనార్హం. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

**పూరి తీరంలో సైకతశిల్పం..**

ఇదిలావుంటే, కోహ్లీ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్.. పూరి(ఒడిశా) సాగర తీరంలో కోహ్లీ సైకత శిల్పం రూపొందించారు. క్రికెట్ మైదానంపై విరాట్ ఉన్నట్లు ఎంతో చక్కగా రూపొందించారు. బ్యాట్‌పై హ్యాపీ బర్త్‌డే విరాట్ అని రాసుకొచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఆయనే నెట్టింట పోస్ట్ చేశారు.



# అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో స్టన్ అయ్యేలా..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవలే తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకున్న అనన్య నాగళ్ల, సెన్సేషన్ గా మారింది. ఈ సారి బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో సొగసును మెరిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. "బ్లాక్ లవ్%ూ%" అనే క్యాప్షన్ తో తన ఫోటోలను షేర్ చేయగా, నెటిజన్లు ఇన్‌స్టాగ్రామ్ ను కామెంట్లతో ముంచెత్తారు. ఈ గ్లామర్ ఫోటోల ద్వారా అనన్య తనలోని స్టైలిష్ మరియు ఎలిగెంట్ లుక్స్ ని అందరికీ పరిచయం చేసింది. అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను స్టన్ అయ్యేలా చేశాయి. సింపుల్ మరియు క్లాసి జ్యూయల్రీతో తన లుక్ ను మరింత ఎలివేట్ చేసింది. చోకర్ నెక్లెస్, ట్రెడిషనల్ ఇయర్ రింగ్స్ తో తన లుక్ కు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లుక్ లో అనన్యకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ ఎంపికలలో ఉన్న విశిష్టత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వేలకు పైగా లైక్స్ మరియు కామెంట్స్ తో వైరల్ అయ్యాయి. "నువ్వు కూడా గ్లామర్ డోస్ తో షాక్ ఇచ్చేస్తున్నావు" అంటూ ఒక కామెంట్ ఉండగా, మరికొంతమంది ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అనన్య నాగళ్ల పట్ల అభిమానుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఆమె కెరీర్ లో ఈ గ్లామర్ లుక్ ఒక కొత్త అధ్యాయం లాంటిదని చెప్పవచ్చు. అనన్య తన సినిమా కెరీర్ లో మోస్ట్ లీ పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ పై దృష్టి సారించినప్పటికీ, ఈ విధంగా గ్లామర్ పిక్స్ తో కూడా సర్‌ప్రైజ్ చేయడం చూస్తుంటే, అభిమానుల అంచనాలను పెంచుతోందని చెప్పాలి. ఇటీవల 'పొట్టేల్' సినిమా విడుదలతో పాటు ఈ గ్లామర్ లుక్ తో ఆమె పేరు మరింతగా వెలుగులోకి వచ్చింది. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఎలాంటి పాత్రలను సెలెక్ట్ చేసుకుంటుందో చూడాలి.





**ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్**

**ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com